RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

హైవే రోడ్లపై ధాన్యం అరబెట్టవద్దు..

2


| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 77 | ఏప్రిల్ 06 సోమవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 77 | April 06 Monday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


# లాస్ట్ 48 గంటలే.. ట్రంప్ వార్నింగ్

## ఇక భీకర దాడులు చేస్తాం.. ఇరాన్‌కు నరకమే.. వాల్‌స్ట్రీట్ జర్నల్ లో కథనం



వాషింగ్టన్ జనసంఘర్షణ

మధ్యప్రాచ్యంలో పరిస్థితులు క్షణక్షణానికి మారిపోతున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య జరుగుతున్న పోరులో ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. హోర్ముజ్ జలసంధిని 48 గంటల్లోగా తిరిగి తెరవాలని, లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు అల్టిమేటం జారీ చేశారు. హోర్ముజ్ జలసంధి వ్యవహారంపై డొనాల్డ్ ట్రంప్ తీవ్ర పదజాలంతో ఇరాన్‌ను హెచ్చరించారు. "మంగళవారం ఇరాన్‌లో పవర్ ప్లాంట్ డే, బ్రిడ్జ్ డే అన్నీ కలిపి ఒకేసారి రాబోతున్నాయి. ఆ దెబ్బకు మీరు నరకం చూస్తారు. హోర్ముజ్ జలసంధిని వెంటనే తెరవండి" అంటూ ఆయన సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇరాన్ పర్వత ప్రాంతాల్లో లోపల చిక్కుకుపోయిన ఎఫ్-15 క్రూ మెంబర్/కర్నల్‌ను అమెరికా బలగాలు ప్రాణాలకు తెగించి కాపాడాయి. ఈ విషయాన్ని డొనాల్డ్ ట్రంప్ ధృవీకరించారు. రక్షించబడిన రెండో అమెరికన్ ఎయిర్‌మ్యాన్‌కు తీవ్ర గాయాలయ్యాయని ట్రంప్ తెలిపారు.

దాదాపు 36 గంటల పాటు ఇరాన్ భూభాగంలో చిక్కుకున్న ఈ పైలట్‌ను రక్షించే ఆపరేషన్‌లో ఇజ్రాయెల్ కీలక ఇంటెలిజెన్స్ సమాచారాన్ని అందించినట్లు భద్రతా వర్గాలు తెలిపాయి. విమానాల ధ్వంసం: రెస్క్యూ ఆపరేషన్ సమయంలో రెండు వీజ-130జీ రవాణా విమానాలు ఇరుక్కుపోవడంతో, అవి ఇరాన్ చేతికి చిక్కకుండా అమెరికా బలగాలే స్వయంగా వాటిని ధ్వంసం చేసినట్లు వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదించింది. అమెరికా రెస్క్యూ ఆపరేషన్ విఫలమైందని ఇరాన్ పేర్కొంది. దక్షిణ ఇస్ఫహాన్‌లోని ఒక పాడుబడిన విమానాశ్రయం వద్ద ఈ ఆపరేషన్‌ను తమ బలగాలు సమర్థవంతంగా అడ్డుకున్నాయని ఇరాన్ సైన్యం తెలిపింది. రెండు జ-130 విమానాలు, రెండు

➢ మిగతా 2వ పేజీలో..

# సిద్ధాంతమే పార్టీ బలం

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



హైదరాబాద్ జనసంఘర్షణ

భారతీయ జనతా పార్టీ వరుసగా మూడుసార్లు అధికారంలోకి రావడంతో పాటు, ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించడానికి పార్టీ 'సిద్ధాంత బలమే' ప్రధాన కారణమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఏప్రిల్ 6న బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన తన నివాసంపై పార్టీ జెండాను ఘనంగా ఎగరేశారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలందరికీ ఆయన ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఓ ప్రకటన విడుదల చేశారు.

➢ మిగతా 2వ పేజీలో..

# కోల్‌కత్తాను లక్ష్యంగా చేసుకుంటాం

## భారత్‌పై బెదిరింపులకు దిగిన పాకిస్థాన్

న్యూఢిల్లీ జనసంఘర్షణ

కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటామంటూ పాకిస్థాన్ మరోసారి భారత్‌పై బెదిరింపులకు దిగింది. పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ శనివారం మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఏదైనా ఘర్షణ జరిగితే అది సరిహద్దులకే పరిమితం కాదని, భారతదేశం లోపలికి చొచ్చుకొస్తామని, కోల్‌కతాను కూడా టార్గెట్ చేస్తామని హెచ్చరించారు. అయితే, ఆయన ఎప్పటిలాగే ఎలాంటి ఆధారాలు

➢ మిగతా 2వ పేజీలో..



# ఆపరేషన్ సిందూర్ ఇంకా పూర్తి కాలేదు

## రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ హెచ్చరిక

కేరళ జనసంఘర్షణ

పాక్ మంత్రి వ్యాఖ్యలకు ముందు భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గట్టి హెచ్చరికలు జారీ చేశారు. పాకిస్థాన్ ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే "ఊహించని, నిర్ణయాత్మక" ప్రతిస్పందన ఉంటుందని స్పష్టం చేశారు. కేరళలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ 2025లో 26 మంది ప్రాణాలను బలిగొన్న పహల్గామ్ ఉగ్రదాడిని గుర్తు చేశారు. "ఆపరేషన్ ఇంకా పూర్తి కాలేదని నేను మీకు చెప్పాలనుకుంటున్నాను. పాకిస్థాన్ ఇలాంటి పనులను పునరావృతం చేస్తే, మన సాయుధ దళాలు వారికి



జీవితంలో మర్చిపోలేని విధంగా తగిన బుద్ధి చెబుతాయి" అని సింగ్ తేల్చి చెప్పారు. పహల్గామ్ దాడి నుంచి కాల్పుల విరమణ వరకు ఏప్రిల్ 22, 2025న జరిగిన

➢ మిగతా 2వ పేజీలో..

# నేడు సీఎం ఆదిలాబాద్‌లో పర్యటన



ఈ నెల 6వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు నిర్మల్ జిల్లా బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి అమ్మవారిని సీఎం దర్శించుకోనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు బాసర ఆలయ విస్తరణ అభివృద్ధి పనులకు సంబంధించి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొననున్నారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు ఆదిలాబాద్ జిల్లా పిప్రి చేరుకోనున్నారు. పిప్రిలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 2.30 గంటలకు పిప్రిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సీఎం రేవంత్ హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

# తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన



హైదరాబాద్ జనసంఘర్షణ

వాతావరణశాఖ మరోసారి కీలక అలర్ట్ ఇచ్చింది. ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఏపీ, తెలంగాణలో వర్షాలు పడే అవకాశం ఉందని అంచనా వేసింది. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు పడే సూచనలుండగా... మరికొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడొచ్చని పేర్కొంది. ఈ మేరకు హెచ్చరికలను జారీ చేసింది. తెలంగాణలో ఇవాళ తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులతో కూడిన వర్షాలు ఆదిలాబాద్,

➢ మిగతా 2వ పేజీలో..

# అరకు లోయలో భూకంపం




విశాఖపట్నం జనసంఘర్షణ

ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రముఖ పర్యాటక ప్రాంతమైన అరకు లోయలో భూకంపం వచ్చింది. ఆదివారం రాత్రి 11.30 గంటలకు అరకు లోయ, పాడేరు, పెదబయలు, హుకుంపేట ప్రాంతాల్లో భూమి స్వల్పంగా కంపించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 4.4గా నమోదైందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ తెలిపింది. భూకంప కేంద్రం ఒడిశాలోని కోరాపుట్ ప్రాంతంలో ఉన్నదని వెల్లడించింది. సుమారు 30 సెకన్ల పాటు ప్రకంపనలు వచ్చాయని స్థానికులు తెలిపారు. అర్ధరాత్రి సమయంలో భూమి కంపించడంతో ఏం జరుగుతుందో తెలియక ఇండ్లలో నిద్రిస్తున్నవారు భయంతో బయటకు పరుగులు తీశారు. ఎన్నడూలేని విధంగా ఒక్కసారిగా భూమి కంపించడంతో భయాందోళనకు గురయ్యామని స్థానికులు చెబుతున్నారు.

➢ మిగతా 2వ పేజీలో..

# లాస్ 48 గంటలే.. ట్రంప్ వార్నింగ్

**మొదటిపేజీ తరువాయి..** బ్లాక్ హాక్ హెలికాప్టర్లు కూలిపోయినట్లు ఇరాన్ వెల్లడించింది. దానికి సంబంధించిన శిథిలాల వీడియోలను కూడా విడుదల చేసింది. యుద్ధ ప్రభావం గల్ఫ్ దేశాలపై తీవ్రంగా పడుతోంది. ఆదివారం యూఏఈపై 60 ప్రక్షేపకాలను ఇరాన్ ప్రయోగించింది. వీటిలో తొమ్మిది బాలిస్టిక్ క్షిపణులు, 50 డ్రోన్లు, ఒక క్రూయిజ్ క్షిపణి ఉన్నాయి. ప్రస్తుత యుద్ధంలో యూఏఈపై ఇప్పటివరకు 507 బాలిస్టిక్ క్షిపణులు, 2,191 డ్రోన్లతో దాడులు జరిగినట్లు ఆ దేశ రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. అబుదాబి, బహ్రెయిన్‌లో మంటలు: దాడుల కారణంగా అబుదాబిలోని పెట్రోకెమికల్ ప్లాంట్‌లో మంటలు చెలరేగాయి. బహ్రెయిన్‌లోని ఒక ఫ్యాక్టరీలో కూడా అగ్నిప్రమాదం జరిగింది. కువైట్‌పైకి కూడా ఇరాన్ క్షిపణులు దూసుకురావడంతో, ఆ దేశ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ రంగంలోకి దిగి వాటిని అడ్డుకున్నాయి. హార్ముజ్ జలసంధి గుండా భారత నౌక..

చమురు సంక్షోభం భయాలు

ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరాపై ఈ యుద్ధం తీవ్ర ప్రభావం చూపుతోంది. పశ్చిమాసియా యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి హార్ముజ్ జలసంధి గుండా ప్రయాణించిన తొమ్మిదో భారతీయ ట్యాంకర్‌గా 'గ్రీన్ ఆశా' అనే ఎల్‌పీజీ ట్యాంకర్ సురక్షితంగా గమ్యం చేరుకుంది. అలాగే, 'ఓషన్ థండర్' అనే ఇరాక్‌కు చెందిన ముడి చమురు నౌక కూడా జలసంధిని దాటింది. అయితే, చమురు సరఫరాలో ఆటంకాలు ఏర్పడుతుండటంతో ప్రపంచవ్యాప్తంగా చమురు సంక్షోభం మరింత ముదిరే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇజ్రాయెల్ దాడులు: దక్షిణ లెబనాన్‌లోని బీరుట్ నగర శివార్లపై ఇజ్రాయెల్ దళాలు వైమానిక దాడులను ముమ్మరం చేశాయి. ఇరాన్ క్షిపణులను కూడా ఉత్తర ఇజ్రాయెల్ గగనతలంలో అడ్డుకున్నాయి. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తూ హిజ్బుల్లా దాడులు చేస్తోందని ఇజ్రాయెల్ ఆరోపించింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ఈజిప్ట్ విదేశాంగ మంత్రి, అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్.. ఇరాన్ దౌత్యవేత్తలతో చర్చలు జరుపుతున్నారు. ఒమన్ సైతం ఇరాన్, అమెరికా మధ్య మధ్యవర్తిత్వం వహించేందుకు ప్రయత్నిస్తోంది. ఏప్రిల్ 5 నుండి కువైట్ ఎయిర్‌వేస్ భారత్‌కు విమాన సేవలను పునరుద్ధరించనున్నట్లు ప్రకటించింది.

# సిద్ధాంతమే పార్టీ బలం

**మొదటిపేజీ తరువాయి..** శుభాకాంక్షలు తెలుపుతూ ఓ ప్రకటన విడుదల చేశారు. అంత్యోదయ సిద్ధాంతమే మోదీ లక్ష్యం

సమాజంలో అట్టడుగున ఉన్న చిట్టచివరి నిరుపేదకు సైతం అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించాలన్నదే బీజేపీ 'అంత్యోదయ' సిద్ధాంతమని బండి సంజయ్ పేర్కొన్నారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ కలలుగన్న ఆ అంత్యోదయ సిద్ధాంతాలను మహానేత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తూచా తప్పకుండా అమలు చేస్తున్నారని ఆయన కొనియాడారు.

2 సీట్ల నుంచి అప్రతిహత పాలన వరకు..

గతంలో బీజేపీని విమర్శించిన వారిపై సంజయ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. "కేవలం 2 సీట్లతో మొదలైన బీజేపీ ప్రస్థానం.. నేడు నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్రంలో 12 ఏళ్లుగా అప్రతిహత పాలనగా కొనసాగుతోంది. రెండు సీట్లతో మీరేం సాధిస్తారని నాడు వెక్కిరించిన పార్టీలే.. నేడు బీజేపీ దెబ్బకు కాలగర్భంలో కలిసిపోయాయి. దీనికి ఏకైక కారణం బీజేపీ సిద్ధాంత బలం, జాతీయవాద భావాలే" అని ఆయన స్పష్టం చేశారు.

ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సాధించిన చారిత్రక విజయాలను బండి సంజయ్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రస్తావించారు.

ఆర్టికల్ 370 రద్దు: కాశ్మీర్ ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం అందించిన ఘనత మోదీ ప్రభుత్వానిదే.

రామ మందిర నిర్మాణం: అయోధ్యలో భవ్య రామ మందిరాన్ని నిర్మించి కోట్లాది మంది హిందువుల చిరకాల ఆకాంక్షను నెరవేర్చారు.

సామాజిక సంస్కరణలు: ట్రిపుల్ తలాఖ్ రద్దు, పౌరసత్వ సవరణ చట్టం (జూూూ) అమలు, వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు.

జాతీయ భద్రత: సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్ వంటి సాహసోపేత చర్యలతో శత్రు దేశాల వెన్నులో వణుకు పుట్టించిన ఏకైక నేత ప్రధాని మోదీ.

పేదరిక నిర్మూలన: దేశవ్యాప్తంగా దాదాపు 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేసి, ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తున్నారు.

2047 నాటికి అగ్రగామిగా భారత్

2047 సంవత్సరం నాటికి భారతదేశాన్ని ప్రపంచంలోనే 'నెంబర్ వన్' దేశంగా (విశ్వగురుగా) మార్చాలనే దృఢ సంకల్పంతో ప్రధాని మోదీ అడుగులు వేస్తున్నారని బండి సంజయ్ తెలిపారు. ఈ మహా యజ్ఞంలో, దేశ నిర్మాణ కృషిలో ప్రతి ఒక్క పౌరుడు భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. వందేమాతరం భారత్ మాతా కీ జై నినాదాలతో ఆయన తన సందేశాన్ని ముగించారు.

# హైవే రోడ్లపై ధాన్యం అరబెట్టవద్దు..

- హైవే అథారిటీ రైతులకు అవగాహన కల్పించకపోవడం నిర్లక్ష్యం.
- నిండుపానాలు బలవుతున్న పట్టించుకోని అధికారులు.
- ఆచన్పల్లి రోడ్డుకు ఒకవైపు బ్రాడ్ గేట్లు వేసి ఆరబెడుతున్నారు.
- కేజీలు పెట్టి అడ్డుగా పెట్టి వరి ని ఆరబెడుతున్నారు.



**బోధన్ :ఏప్రిల్ 05 జన సంఘర్షణ**

గత సంవత్సరం బర్దపూర్ గ్రామానికి చెందిన ఓ రైతు వరి కుప్పకు గుద్దుకొని అక్కడికక్కడే మృతి చెందారు అలాగే చాలా సంఘటనలు ఈ ప్రాంతాల్లో జరుగుతున్నాయి కాబట్టి అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆరోపిస్తున్నారు. నేషనల్ హైవే రోడ్లపై వరి ధాన్యాలు ఆరబెట్టడం వలన జరుగుతున్న ప్రమాదాల జరుగుతున్నాయి రోడ్డుకు ఒకవైపు బ్రాడ్ గేట్లు వేసి కేజీలు పెట్టి అడ్డుగా పెట్టి వరి ని ఆరబెడుతున్నారు. బోధన్ పట్టణంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయం సమీపంలో హైవే ఒకవైపు బ్రాడ్ గేట్లు కేజీ వీళ్లను అడ్డుపెట్టి వారి ధాన్యాన్ని ఆరబెడుతున్నారు పలువురు ప్రశ్నిస్తే ఎదురుగా మాట్లాడుతురని స్థానికులు ఆరోపిస్తున్నారు ఇలాంటి వారిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికేతరాలు స్థానికులు రుద్రవించారు ప్రముఖులు పలువురు ఆరోపించారు.

ఇలాంటి వారిపై తగు చర్యలు తీసుకోవాలన్నారు ప్రతిసారి ఇలాగే చేస్తున్నారని రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని పలు ప్రమాదాలు గురవుతున్నామని స్థానికులు ఆరోపించారు.

అధికారులు ఉషకాలంలో స్పందించి ఈ బోధన్ పట్టణంలోని ఆచన్పల్లి ,పండు ఫారం వరకు వరి ఆరబెట్టకుండా చూడాలని పోలీసులు , అధికారులకు ఆచన్పల్లి వాసులు డిమాండ్ చేస్తున్నారు.




రైతులకు హైవే పెట్రోలింగ్ సిబ్బంది రైతులకు అవగాహన కల్పించకుండా ప్రమాదాలు జరుగుతున్నాయి. స్థానికుల ఆరోపిస్తున్నారు.

హైవే ఆ పార్టీ వారు వారి ఆరబెట్టే పత్తి రైతుకు అవగాహన కల్పించాలని లేదంటే కేసులు పెడతామని అవగాహన కల్పించి వారిని వారి ధాన్యాన్ని ఆరబెట్టకుండా పలు చర్యలు తీసుకోవాలని స్థానికులు తెలిపారు. పాణాలు పోతే రావంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం సాయంత్రం బోధన్ పట్టణానికి చెందిన 30 కోట్ చెందిన ఒక బైకు బైక్ పై నుండి ఇద్దరు పడే తీవ్ర గాయాలు పాలయ్యారు. ఇకనైనా అధికారులు స్పందించి వారిపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు ఆరోపిస్తున్నారు.

# కోల్‌కత్తాను లక్ష్యంగా చేసుకుంటాం

**మొదటిపేజీ తరువాయి..** లేకుండానే ఈ వ్యాఖ్యలు చేశారు. సియాల్‌కోట్‌లో విలేకరులతో మాట్లాడిన ఆసిఫ్.. "భారతదేశం ఈసారి ఏదైనా 'ఫాల్స్ ఫ్లాగ్' ఆపరేషన్‌కు పాల్పడితే, దేవుడి దయతో మేము యుద్ధాన్ని కోల్‌కతా వరకు తీసుకువెళతాము" అని అన్నారు. భారత్ తమ సొంత వ్యక్తులను లేదా జైళ్లలో ఉన్న పాకిస్థానీలను ఉపయోగించి దాడులు సృష్టించి, ఆ నెపాన్ని ఉగ్రవాదంపై నెట్టే ప్రయత్నం (ఫాల్స్ ఫ్లాగ్) చేయవచ్చని ఆయన ఆరోపించారు. కానీ తన వాదనలకు మద్దతుగా ఆయన ఎలాంటి ఆధారాలు చూపలేదు.

'వారి ఇళ్లలోనే దాడి చేస్తాం' ఆసిఫ్ వ్యాఖ్యలు కోల్‌కతాతోనే ఆగిపోలేదు. మాటల దాడిని మరింత పెంచుతూ.. "వారు మళ్లీ ప్రయత్నిస్తే, గత సంవత్సరం కంటే దారుణమైన పరిస్థితులను ఎదుర్కొంటారు. ఈసారి ఘర్షణ 200 నుంచి 250 కిలోమీటర్లకే పరిమితం కాదు. మేము వారి భూభాగంలోకి ప్రవేశించి వారి ఇళ్లలోనే దాడి చేస్తాము" అని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఏమీ మారనప్పటికీ, యుద్ధాన్ని తూర్పు వైపునకు విస్తరిస్తామంటూ పాకిస్థాన్ చేస్తున్న పాత హెచ్చరికలనే ఆయన మరోసారి పునరావృతం చేశారు.

# ఆపరేషన్ సిందూర్ ఇంకా పూర్తి కాలేదు

**మొదటిపేజీ తరువాయి..** పహల్గామ్ దాడి తర్వాత ఇరు దేశాల మధ్య నాలుగు రోజుల పాటు తీవ్ర సైనిక ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. దానికి ప్రతిస్పందనగా, భారత్ 'ఆపరేషన్ సింధూర్' (రాజూవతీఫ్ఆశీఅ రాఆఅసశీశీ) చేపట్టి పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (ూశీఖ)లోని ఉగ్రవాద స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసింది. పాకిస్థాన్ కూడా ఫిరంగి దాడులు, డ్రోన్లు, క్షిపణులతో ప్రతీకారం తీర్చుకునే ప్రయత్నం చేయడంతో ఘర్షణ తీవ్రరూపం దాల్చింది. అనంతరం ప్రత్యక్ష చర్చల ద్వారా మే 10, 2025న ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది.

మాజీ రాయబారి వివాదాస్పద వ్యాఖ్యలు

ఇటీవల, భారత్‌లో పాకిస్థాన్ మాజీ హైకమిషనర్ అబ్దుల్ బాసిత్ సైతం ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలే చేశారు. "ఒకవేళ అమెరికా పాకిస్థాన్‌పై దాడి చేస్తే, మేము రెండో ఆలోచన లేకుండా భారత్, ముంబై, న్యూఢిల్లీలపై దాడి చేయాల్సి ఉంటుంది" అని ఆయన ఓ చర్చా కార్యక్రమంలో వ్యాఖ్యానించడం గమనార్హం. పాకిస్థాన్‌కు వేరే ఆప్షన్ ఉండదని ఆయన పేర్కొన్నారు.

ప్రాంతీయ ఉద్రిక్తతల నేపథ్యం

పశ్చిమ సరిహద్దులో పాకిస్థాన్ తీవ్ర ఘర్షణలను ఎదుర్కొంటున్న సమయంలోనే ఈ వ్యాఖ్యలు వెలువడటం ప్రాధాన్యత సంతరించుకుంది. కాబూల్, కాందహార్, పక్తికా వంటి ప్రాంతాల్లో పాక్ దళాలు వైమానిక దాడులు చేశాయని, పౌర స్థావరాలను ధ్వంసం చేశాయని ఆఫ్ఘన్ తాలిబాన్ ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ ఆరోపించారు. స్వతంత్ర నిర్ధారణ లేనప్పటికీ, ఈ నివేదికలు ఆసియాలో భద్రతా వాతావరణాన్ని మరింత అస్థిరపరుస్తున్నాయి.

ఖవాజా ఆసిఫ్ తాజా హెచ్చరికలపై భారత్ ఇంకా అధికారికంగా స్పందించనప్పటికీ, ఇరు దేశాల మధ్య మాటల యుద్ధం ముదురుతుండటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన

**మొదటిపేజీ తరువాయి..** నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాలలో అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. ఏప్రిల్ 6వ తేదీన ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులతో కూడిన వర్షాలు

# బుషెహర్ అణు కేంద్రంపై దాడులు.. ఒకరి మృతి

**టెహ్రాన్**

ఫిబ్రవరి 28న ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మరణంతో భగ్గుమన్న మిడిల్ ఈస్ట్ యుద్ధం.. గల్ఫ్ దేశాలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తోంది. ఒకప్పుడు సురక్షిత ప్రాంతాలుగా భావించిన గల్ఫ్ దేశాలు ఇప్పుడు ప్రత్యక్ష ముప్పును ఎదుర్కొంటున్నాయి. ఆర్థికంగా, భౌగోళికంగా ఈ యుద్ధ ప్రభావం మిడిల్ ఈస్ట్ దాటి ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తోంది.

బుషెహర్ అణు కేంద్రంపై దాడులు.. ఒకరి మృతి

శనివారం ఉదయం ఇరాన్ నైరుతి భాగంలోని బుషెహర్ అణు విద్యుత్ కేంద్రం సమీపంలో అమెరికా-ఇజ్రాయెల్ ప్రయోగించిన ప్రొజెక్టైల్ పడి ఒక భద్రతా సిబ్బంది మృతి చెందారు. అయితే, అణు కేంద్రం ప్రధాన సదుపాయాలకు ఎలాంటి నష్టం వాటిల్లలేదని సమాచారం. ఈ కేంద్రంపై దాడులు జరగడం ఇది నాలుగోసారి. ఈ దాడి అనంతరం రేడియేషన్ స్థాయుల్లో ఎలాంటి పెరుగుదల నమోదు కాలేదని అంతర్జాతీయ అణుశక్తి ఏజెన్సీ కూడా స్పష్టం చేసింది.

కుప్పకూలిన అమెరికా యుద్ధ విమానాలు.. పైలట్ కోసం గాలింపు

గత 35 రోజులుగా ఇరాన్ గగనతలంలో ఎలాంటి నష్టాన్ని చవిచూడని అమెరికాకు శనివారం ఎదురుదెబ్బ తగిలింది. ఇరాన్ దళాలు అమెరికాకు చెందిన ఎఫ్-15ఈ ఫైటర్ జెట్‌ను కూల్చివేశాయి. అందులో ఉన్న ఇద్దరు సిబ్బందిలో ఒకరిని అమెరికా రక్షించగా, మరొకరు అదృశ్యమయ్యారు. కోహ్గిలుయెహ్, బోయర్-అహ్మద్ ప్రావిన్స్‌లోని పర్వత ప్రాంతంలో తప్పిపోయిన పైలట్ కోసం ఇరు దేశాల దళాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. అటు గల్ఫ్ ప్రాంతంలోనూ అమెరికాకు చెందిన ఏ-10 గ్రౌండ్ అటాక్ ఎయిర్‌క్రాఫ్ట్‌ను కూల్చేసినట్లు ఇరాన్ మిలిటరీ ప్రకటించింది. అయితే ఆ పైలట్‌ను రక్షించినట్లు అమెరికా మీడియా వెల్లడించింది.

ఇతర ప్రాంతాల్లో బాంబుల మోత

పెట్రోకెమికల్ హబ్: నైరుతి ఇరాన్‌లోని మహ్షహర్ స్పెషల్ పెట్రోకెమికల్ జోన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు చేశాయి. మూడు ప్రధాన కంపెనీలు దెబ్బతిన్నాయి. శనివారం ఉదయం డ్రోన్ల దాడి కారణంగా టెహ్రాన్‌లో పలు భారీ పేలుళ్లు సంభవించాయి. ఇరాక్‌లోని బస్రా సమీపంలో విదేశీ చమురు కంపెనీల నిల్వ కేంద్రాలపై డ్రోన్ దాడి జరిగి మంటలు చెలరేగాయి. బహ్రెయిన్‌లో అడ్డుకున్న డ్రోన్ల శకలాలు పడి నలుగురు గాయపడ్డారు. దుబాయ్‌లోని ఒరాకిల్ భవనంపై కూడా శకలాలు పడినా ఎవరికీ గాయాలు కాలేదు.

భారీగా ప్రాణనష్టం.. కాల్పుల విరమణకు ఇరాన్ తిరస్కరణ

# రాష్ట్రంలో భూతగాదాలకు ఇక చెక్..

- సంచలన నిర్ణయం తీసుకున్న తెలంగాణ సర్కార్..

**జన సంఘర్షణ డెస్క్ ఏప్రిల్ 05**

రాష్ట్రంలో భూ పరిపాలనను ప్రక్షాళన చేయడమే లక్ష్యంగా సర్కార్ సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టబోతోంది. ఇకపై సర్వే నంబర్ల వారీగా డిజిటల్ సర్వే పూర్తి కాకుండా రిజిస్ట్రేషన్లు నిర్వహించకూడదని భావిస్తోంది. దీనికోసం రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలను సమన్వయం చేస్తూ భూ భారతిలో ఇంటిగ్రేటెడ్ ల్యాండ్ మేనేజ్మెంట్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురానుంది. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో భూమికి సంబంధించిన దస్తావేజులు ఉంటే ప్రాసెస్ పూర్తవుతుంది. కానీ, క్షేత్రస్థాయిలో ఆ భూమి ఉందా? సరిహద్దులు సక్రమంగా ఉన్నాయా? అనేది రిజిస్ట్రేషన్ అధికారుల పరిధిలోకి రాదు.

**అధికారులకు సవాల్‌గా..**

దీని వలన ఒకే సర్వే నంబర్‌పై డబుల్ రిజిస్ట్రేషన్లు జరగడంతో వివాదాలు మొదలవుతున్నాయి. అంతేగాక ప్రభుత్వ, ప్రైవేటు భూముల మధ్య స్పష్టత లేకపోవడం, వాటిని గుర్తించేందుకు అధికారులకు సవాల్ గా మారుతున్నది. ఇరు పార్టీల మధ్య రిజిస్ట్రేషన్ల ప్రాసెస్ ముగిసిపోయిన తర్వాత వివాదాలు మొదలు అవుతున్నాయి.
అధికారుల రికార్డుల ప్రకారం ప్రస్తుతం సుమారు 70 శాతం కంటే ఎక్కువ కేసులు భూ వివాదాలతోనే కోర్టుల్లో పెండింగ్ లో ఉన్నట్లు చెప్తున్నారు. దీంతోనే ఈ కొత్త విధానాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

**కొత్త విధానంతో ఇలా..?**

కొత్త విధానంలో సర్వే , రిజిస్ట్రేషన్ ప్రక్రియలు ఒకదానితో ఒకటి అనుసంధానమై ఉంటాయి.ఎవరైనా భూమిని అమ్మాలనుకున్నప్పుడు, ముందుగా సర్వే కోసం దరఖాస్తు చేసుకోవాలి. ఆ తర్వాత డిజిటల్ కో ఆర్డినేట్స్ ఆధ్వర్యంలో ఆధునిక టెక్నాలజీ ద్వారా భూమి అక్షాంశాలు, రేఖాంశాలను గుర్తిస్తారు. నిర్వేశిత సర్వేయర్లు సర్వేను మానిటరింగ్ తోపాటు డిజిటల్ రికార్డ్స్ లో నమోదు చేస్తారు. ఆ తర్వాత సరిహద్దులు ఖరారైన వెంటనే ఆ వివరాలు ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌లో అప్‌డేట్ అవుతాయి. పోర్టల్‌లో సర్వే డేటా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాతే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో క్రయవిక్రయాలు జరుగుతాయి. ఈ విధానంతో రిజిస్ట్రేషన్ శాఖలో గణనీయమైన మార్పులు కనిపించనున్నాయి. భూ వివాదాల కొత్త కేసులు 80 శాతం నుంచి 90 శాతం తగ్గే ఛాన్స్ ఉన్నది. డబుల్ రిజిస్ట్రేషన్లు 100 శాతం తగ్గుతాయి. కోర్టుల్లోని పెండింగ్ కేసులు కూడా క్రమంగా క్లియర్ అవుతాయని




ఆఫీసర్లు తెలిపారు.

**టైటిల్ గ్యారంటీ..**

భూ పరిపాలన నిపుణుల విశ్లేషణ ప్రకారం కేవలం కాగితాల మీద రిజిస్ట్రేషన్ కాకుండా, క్షేత్రస్థాయి కొలతలతో రిజిస్ట్రేషన్‌ను లింక్ చేయడం వల్ల 'టైటిల్ గ్యారెంటీ' లభిస్తుంది. దీని వల సామాన్య రైతులకు, రియల్ ఎస్టేట్ రంగానికి మరింత భరోసా లభిస్తుందని ఎక్స్ పర్ట్స్ వివరిస్తున్నారు. మరోక వైపు సర్వే చేసిన భూమికి ఆధార్ లాంటి యూనిక్ నంబరును కేటాయించడం వలన, భూమాఫియాకు అడ్డుకట్ట పడటమే కాకుండా, రాష్ట్ర ఖజానాకు కూడా పారదర్శకమైన ఆదాయం సమకూరుతుందని వివరించారు. భూ భారతి ద్వారా రాబోతున్న ఈ మార్పులు సామాన్యుల భూమికి రక్షణ కవచంగా నిలుస్తుందని అధికారులు చెప్తున్నారు.

## నాళేశ్వర్ గ్రామంలో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

- బాబు జగ్జీవన్ రామ్ యూత్ సభ్యులు
- ముఖ్య ఆతిథులుగా సర్పంచ్ ఆర్మూర్ లావణ్య, ఉప సర్పంచ్ ఆర్మూర్ శ్రీనావాస్ పాల్గొన్నారు.

**బోధన్: ఏప్రిల్ 05 జన సంఘర్షణ**

నవీపేట్ మండలం నాళేశ్వర్ గ్రామంలో ఆదివారం బాబు జాగ్జీవన్ రామ్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో వారి 119వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాళేశ్వర్ సర్పంచ్ ఆర్మూర్ లావణ్య మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన బాపూజీగా అయన చిరస్మరణీయులు భారత స్వతంత్ర ఉద్యమకారుడిగా, సంఘసంస్కర్తగా, హరిత విప్ల ప్రదాతగా, తన పాత్ర పోషించాడు. తన చిన్న వయసులోనే మంత్రిగా భారత ఉప ప్రధానిగా సేవలు అందించారు. అణగారిన వర్గాల అభ్యున్నతి దళితుల హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేశారు. ఆయన జయంతిని తెలంగాణతో సహా దేశవ్యాప్తంగా అధికారికంగా నిర్వహిస్తూ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆర్మూర్ లావణ్య, ఉపసర్పంచ్ ఆర్మూర్ శ్రీనివాస్, మాజీ సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మండ్లు, మండలకాంగ్రెస్ యూత్ ఆద్యక్షుడు చిన్నదోడ్డి ప్రవీణ్, గ్రామబివృద్ధి కమిటి సభ్యులు తూము లక్ష్మణ్, కాలగడ్డ సంజీవ్, బర్దిపురం రాజేందర్, పాందు రాజేశ్వర్, దశరథ్, బాబు జగ్జీవన్ రామ్ యూత్ సుంకరి రాజు, పోశెట్టి, సుమన్, దశకాంత్, జ్ఞానోదయ్, రాజు, నరేష్, ఉదయ్, ప్రవీణ్, ప్రదీప్, గ్రామస్తులు రొయ్యల శేఖరు, రఘు, నహీం పాల్గొన్నారు.



## తెలంగాణ విశ్వవిద్యాలయం యూనివర్సిటీలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు

**బోధన్ : ఏప్రిల్ 05 జన సంఘర్షణ**

తెలంగాణ విశ్వవిద్యాలయంలో యూనివర్సిటీ ఎస్సీ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. రాంబాబు మాట్లాడుతూ..బాబు జగ్జీవన్ రామ్ బడవు, బలహీన వర్గాల అభివృద్ధికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. ఆయన చేసిన సేవలు దేశానికి మరపురానివని పేర్కొంటూ విద్యార్థిని, విద్యార్థులు ఆయన ఆశయాలను పునికి పుచ్చుకొని వాటి సాధనకు శ్రమించాలని పిలుపునిచ్చారు. ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ డా.జి.వాణి మాట్లాడుతూ..బాబు జగ్జీవన్ రామ్ జీవితం మహిళలకు గొప్ప స్ఫూర్తి అని ఆయన చూపిన విలువలు, పట్టుదల, సేవాస్ఫూర్తి మహిళలు ధైర్యంగా తమ లక్ష్యాల వైపు ముందుకు సాగడానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి. రాంబాబు, ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ డా. జి. వాణి, బాయ్స్ హాస్టల్ వార్డెన్ డాక్టర్. రాథోడ్, వివిధ విభాగాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు...

- పాల్గొన్న దళిత చైతన్య వేదిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉక్కుల అశోక్

**హైదరాబాద్ సిటిబ్యూరో /ఏప్రిల్ 5 ( జనసంఘర్షణ )**

పూజ్య బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని దళిత చైతన్య వేదిక (డిసివి ) ఆధ్వర్యంలో ఉదయం .09:30 గంటలకు దళిత చైతన్య వేదిక (డిసివి) సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా.ఉక్కుల అశోక్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. చింతపల్లి గూడ ఎక్స్ రోడ్ చౌరస్తా వద్ద బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించిన ఆదిభట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి సత్యనారాయణ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చింతపల్లి గూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జోగు నర్సింహ, నాయకులు ఉడతల రవి కుమార్ గౌడ్, బిక్కు నాయక్ ఆర్‌టీసి కొంపల్లి పాపిరెడ్డి, దర్శనం లక్ష్మణ్, జక్క అనంతరెడ్డి, గౌని రాజు గౌడ్, ఉడుతల రాజు గౌడ్, దర్శనం శివ కుమార్, మున్సిపాలిటీ సిబ్బంది జోగు ముత్యాలు, రమేష్, జోగు పవన్, తదితర సిబ్బంది మరియు కొంగరకాలన్ డివిజన్ చింతపల్లి గూడ , మల్శెట్టిగూడ రాందాస్ పల్లి, మంగళపల్లి గ్రామాలకు చెందిన వివిధ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా భారీ సంఖ్యలో తరలి ముందుకు వచ్చి విజయవంతం చేశారు.



## అరుంధతి నగర్ బస్తీలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

- పాల్గొన్న గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్

**హైదరాబాద్ సిటిబ్యూరో /ఏప్రిల్ 5(జనసంఘర్షణ )**



గాంధీనగర్ డివిజన్, అరుంధతి నగర్ బస్తీలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ పాల్గొని పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ రాజకీయాల్లో అజరామరమైన ముద్ర వేసిన మహానేత, సామాజిక న్యాయానికి చిరునామా మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ అని అన్నారు మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్ కుమార్, బిజెపి డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, దళిత మోర్చ డివిజన్ అధ్యక్షులు సత్యేంధర్, సాయి కుమార్, సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, శ్రీకాంత్, పీ.నర్సింగ్ రావు, ఎం.ఉమేష్, మదన్మోహన్, ఆనంద్ రావు, లక్ష్మణ్ యాదవ్, హనుమంతు, జ్ఞానేశ్వర్, నీరజ్, రఘు యాదవ్, సాయి కృష్ణ, లక్ష్మి, బిజెపి కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు..





**బోధన్ : ఏప్రిల్ 05 జన సంఘర్షణ**

బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం పంటపొలాలను కాంగ్రెస్ నాయకులు కురిసిన వడగళ్ళ వానతో పంటలు దెబ్బతిన్న సాలురా మండలంలోని హుంసా, మందర్నా, ఖాజాపూర్ గ్రామాలలో నష్టపోయిన వరి, మొక్కజొన్న, అరటి పంట, ఇతర పంట పొలాలను కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రైతులు ఎవరు ఆధైర్య పడవద్దని పంట నష్టం జరిగినా రైతు పొలాలను వ్యవసాయ అధికారులు పరిశీలించి నివేదికను బోధన్ శాసనసభ్యులు పి. సుదర్శన్ రెడ్డి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని అలాగే గత సంవత్సరం మంజీరా నది వరదల వల్ల పూర్తిగా పంట నష్టం జరిగిన హుంసా, మందర్నా, ఖాజాపూర్, ఇతర గ్రామాల రైతులకు రావలసిన పంట నష్టం తాలూకు డబ్బులను వెంటనే ఇప్పించే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇవ్వడం జరిగింది.

## శక్కర్ నగర్ చౌరస్తాలో జగ్జీవన్ రావు 119 జయంతి

**బోధన్ : ఏప్రిల్ 05జన సంఘర్షణ**

బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ చౌరస్తాలో జగ్జీవన్ రావు 119 జయంతి ఘనంగా జరుపుకోవడం జరిగింది. అలాగే బోధన్ టీవీస్ ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షుడు బి.సుధాకర్, ఉపాధ్యక్షులు వీరపురం పోశెట్టి, కాళ్ళమహేందర్, ప్రవీణ్, బి.వాసు, కోటగిరి సతీష్, బి.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## బోధన్ పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి

**బోధన్: ఏప్రిల్ 05 జన సంఘర్షణ**


బోధన్ పట్టణం శక్కర్ నగర్ చౌరస్తాలో ఆదివారం ఉదయం భారత స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని, దళిత నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ (బాబూజీ) జయంతిని ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహంతి మాట్లాడుతూ ప్రతి ఏటా ఏప్రిల్ 5న ఘనంగా జరుపుకుంటారు. 1908 ఏప్రిల్ 5న బీహార్‌లోని చంద్వాలో జన్మించిన ఆయన, అణగారిన వర్గాల హక్కులు, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడారు. బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహంతి అన్నారు.ముందుగా బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా ఫోటోకి, విగ్రహానికి పూలమాలలతో ఘనంగా సత్కరించి, జెండా ఆవిషకరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్, మున్సిపల్ చైర్పర్సన్ పద్మశారత్ రెడ్డి, వైస్ చైర్మన్ ఇలియాజ్,బోధన్ టౌన్ సీఐ వెంకరన్నారాయణ, ఎమ్మెర్వో విట్టల్, కౌన్సిలర్స్, కామారెడ్డి గంగాధర్, విద్యాసాగర్, పాపారావు, నాగేశ్వరరావు, రత్నాకర్, ఎస్సి ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ బోధన్ డివిజన్ కన్వినర్ నీరడి ఈశ్వర్, కో కన్వినర్స్ నీరడి రవి, సింగిడే పాండు, దళిత నాయకులు శంకర్ రమేష్, నాగనాథ్, విట్టల్, పోశెట్టి, కందరే శంకర్, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి 4 వ ఆవిర్భావ దినోత్సవం...

**హైదరాబాద్ సిటిబ్యూరో /ఏప్రిల్ 5 (జనసంఘర్షణ )**

భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గాంధీనగర్ డివిజన్ అశోక్ నగర్‌లోని రాజ్య సభ ఎం.పీ. డా. కె.లక్ష్మణ్ నివాసంపై వారి తనయుడు కోవా రాహుల్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, బిజెపి డివిజన్ అధ్యక్షుడు వి. నవీన్ కుమార్, సీనియర్ నాయకులు టి.గోపాల్, రత్న సాయి చంద్, శ్రీకాంత్, పీ.నర్సింగ్ రావు, ఎం.ఉమేష్, లక్ష్మి, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



జన సంఘర్షణ
తెలుగు దినపత్రిక



# ప్రజలకు.. హైకోర్టు దేవాలయం లాంటిది







- సీఎం రేవంత్

**జన సంఘర్షణ డెస్క్: ఏప్రిల్ 05**

వందేళ్లు ఉండేరకంగా హైకోర్టు నిర్మాణం. కోర్టు నిర్మాణం అంటే కేవలం ఇటుకలు, సిమెంట్ తో కట్టే భవనం కాదని అది కోట్లాది మంది సామాన్యులకి న్యాయం మీద కలిగించే నమ్మకమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లాలోని రాజేందర్ నగర్ లో లో హైకోర్టు జోన్ 2 భవనానికి సీఎం రేవంత్ భూమి పూజ చేశారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జోన్–2 నూతన భవన నిర్మాణ పనులకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ ఎస్. వెంకటనారాయణ భట్టి, జస్టిస్ అలోక్ ఆరాధే పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, జస్టిస్ పి. సామ్ కోషి, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుభాష్ రెడ్డి, హైకోర్టు న్యాయమూర్తులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ బి. శివధర్ రెడ్డి తో పాటు మాజీ న్యాయమూర్తులు, న్యాయకోవిదులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వంద ఎకరాల్లో నిర్మించబడే జ్యుడీషియల్ సిటీలో భాగంగా హైకోర్టు జోన్ – 2 నూతన భవన నిర్మాణాలకు భూమిపూజ నిర్వహించడంతో పాటు ఈ సందర్భంగా భవన సముదాయాల నమూనాలతో ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను తిలకించారు.

# చేతికొచ్చిన పంట రాలిపోయె.. అప్పుల ఊబిలో కౌలు రైతులు!

- **వడగండ్ల వాన బీభత్సం. హుంసా, ఖాజాపూర్, మందర్నా గ్రామాల్లో**
- **వరి, అరటి, మామిడి మొక్కజొన్న పంటలకు భారీ నష్టం.**
- **సుమారు 1000 ఎకరాల్లో వరి పంట రాళ్లవానకు దెబ్బతింది.**
- **మందర్నాలో ఇసుక తుఫాన్‌తో కూడిన ఈదురుగాలు**
- **రావడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు.**
- **రాళ్లవానకు మామిడి పంట 100 ఎకరాల్లో నేలమట్టమయ్యింది.**



**బోధన్ : ఏప్రిల్ 05 జన సంఘర్షణ**

నిజామాబాద్ జిల్లా సాలూరు మండలంలో అకాల వర్షం, వడగండ్ల వాన బీభత్సం. హుంసా, ఖాజాపూర్, మందర్నా గ్రామాల్లో వరి, మామిడి పంటలకు భారీ నష్టం. చేతికొచ్చిన పంట రాలిపోయె.. అప్పుల ఊబిలో కౌలు రైతులు! బోదన్ నియోజకవర్గ పరిధిలోని సాలూరు మండలంలో శనివారం రాత్రి వడగండ్ల వాన కురియడంతో వివిధ పంటలకు భారీ నష్టం వాటిల్లింది. అకాల వర్షం రైతులను నిండా ముంచేసింది. మండలంలోని హుంసా, ఖాజాపూర్, మందర్నా గ్రామ శివారులో వడగండ్లతో కూడిన వర్షం కురడంతో చేతుకొచ్చిన వరి పంట, మామిడి పంటలు బాగా నష్టపోయాయి. కోత దశలో ఉన్న వరి రైతుకు ఊరే మిగిలింది. సుమారు 1000 ఎకరాల్లో వరి పంట రాళ్లవానకు దెబ్బతింది. వడగండ్ల వాన కురియడంతో దాన్ని పూర్తిగా రాలిపోయి పంట నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు చేసి పెట్టుబడి పెట్టి కొద్ది రోజుల్లో చేతికొచ్చిన పంటను కోసి వచ్చిన ధాన్యాన్ని విక్రయించి అప్పులు తీరుద్దాం అనుకున్న రైతులకు కన్నీళ్లు మిగిల్చాయి. రైతుల ఆశలపై అకాల వర్షం పిడుగుల దాపురించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మందర్నాలో ఇసుక తుఫాన్‌తో కూడిన ఈదురుగాలు రావడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. గ్రామంలో కుస్తీ పోటీలు నిర్వహిస్తుండగా ఒక్కసారిగా ఇసుక తుఫాన్ చెలరెగడం తో కుసి పోటీలను వదిలేసి ఇళ్లల్లోకి పరుగులు తీశారు. ఈదురు గాలులు రాళ్లవానకు మామిడి పంట 100 ఎకరాల్లో నేలమట్టమయ్యింది.

మామిడి తోటలను కౌలుకు తీసుకున్న వ్యాపారస్తులకు సైతం భారీగా నష్టం వాటిల్లినట్లు బాధిత రైతులు వాపోతున్నారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు తమను అన్ని విధాలుగా ఆదుకోవాలని బాధిత రైతులు వ్యాపారస్తులు డిమాండ్ చేస్తున్నారు.

**కౌలు రైతులకు భారీ నష్టం**

ఎకరాకు 32 బస్తాల చొప్పున కౌలు ఒప్పందం కుదుర్చుకొని వ్యవసాయం చేస్తున్నామని కౌలు రైతులు పేర్కొన్నారు. వడగండ్ల వాన అకాల వర్షంతో చేతికొచ్చిన వరి పంట పూర్తిగా నేలమట్టమవ్వ డంతో పెట్టుబడి తెచ్చిన అప్పులు, పట్టాదారుకు చెల్లించాల్సిన కౌలును ఎలా తీర్చాలని కౌలు రైతులు కన్నీళ్ల పర్యంతమౌతున్నారు. వందల ఎకరాల్లో వరి నేలమట్టం.. మందర్నాలో ఇసుక తుఫాన్ కలకలం బోధన్ మండలంలోని సాలూర, పరిసర గ్రామాల్లో (ఖాజాపూర్, హున్నా, మందర్నా) శనివారం సాయంత్రం అకస్మాత్తుగా కురిసిన భారీ వడగండ్ల వర్షం, ఈదురు గాలులు రైతులను కోలుకోలేని దెబ్బతీశాయి. చేతికొచ్చిన వరి, మొక్కజొన్న, కూరగాయల పంటలు నేలమట్టమవ్వడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్య వివరాలు: పంట నష్టం: భారీగా కురిసిన వడగండ్ల వల్ల పొలాల్లోని వరి పంట నేలరాలగా, సాగులో ఉన్న కూరగాయలు, మొక్కజొన్న పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ప్రాంతాలు: సాలూరతో పాటు ఖాజాపూర్, హున్నా, మందర్నా గ్రామాల్లో వడగండ్ల ప్రభావం తీవ్రంగా ఉంది. వాతావరణం: అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో కూడిన బలమైన గాలులు వీచాయి. రైతుల ఆవేదన: చేతికొచ్చిన పంట కళ్లముందే నష్టపోవడంతో, ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

**పంటలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే షకీల్**

సాలురా మండలంలో అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ధాన్యం కొనుగోలు కేంద్రాలను సకాలంలో ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తక్షణమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తగిన పరిహారం చెల్లించాలని కోరారు. మామిడి అరటి నష్టపోయిన రైతులకు తక్షణం ఆర్థిక సాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. మామిడి అరటి వరి నష్టపోయిన రైతులకు ఆదుకొని అండగా ఉండాలని అన్నారు తక్షణం పంట నష్టాన్ని అంచనా వేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# తెలంగాణ అబ్బాయి – శ్రీలంక అమ్మాయి

- **ప్రేమకథకు హ్యాపీ వెడ్డింగ్.**






**బోధన్ : ఏప్రిల్ 05 జన సంఘర్షణ**

నిజామాబాద్ లింగితండాలో అంతర్జాతీయ పెళ్లి వేడుక. దుబాయ్‌లో పరిచయం ప్రేమగా మారిన బంధం. 5 ఏళ్ల ప్రేమ తర్వాత పెళ్లి బంధంలోకి వెంకటేశ్ – తారుషి.
ఇరు కుటుంబాల అంగీకారంతో పెళ్లికి గ్రీన్ సిగ్నల్. శ్రీలంకకు వెళ్లి అమ్మాయి కుటుంబాన్ని ఒప్పించిన వెంకటేశ్. పది రోజుల క్రితమే లింగితండాకు చేరుకున్న వధువు కుటుంబం. నిన్న ఘనంగా హల్దీ వేడుకలు. శనివారం పెళ్లి... గ్రామంలో పండుగ వాతావరణం. ప్రేమకు ఎల్లలు లేవని మరోసారి నిరూపించిన జంట. ఇద్దరి చూడముచ్చట జంటకు అభినందనలు తెలుపుతున్న గ్రామస్తులు కలిసి వివాహాన్ని నిర్వహించారు.

# సీతారాంపల్లిలో పిడుగుపాటు..

- **బర్రె మృతి**



**దోమకొండ, ఏప్రిల్ 05 ( జన సంఘర్షణ)**

దోమకొండ మండలం సీతారాం పల్లిలో ఆదివారం తెల్లవారుజామున పిడుగు పడటంతో చెరుకు సిద్ధరాములు చెందిన గేదె మృతి చెందింది. ఈ ఘటనతో రైతు కుటుంబం తీవ్ర నష్టపోయామన్నారు. అకాల వర్షాలు, పిడుగు పాటు వల్ల నష్టం జరుగుతుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి నష్టపరిహారం అందించాలని స్థానికులు కోరుతున్నారు.

# బాబు జగజీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలతో సత్కారించిన..ముషీరాబాద్ ఏం ఎల్ ఏ ముఠా గోపాల్....

**హైదరాబాద్ సిటిబ్యూరో/ ఏప్రిల్ 5 ( జనసంఘర్షణ )**



ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి పోతుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మాజీ భారత ఉప ప్రధానమంత్రి కీర్తిశేషులు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ మహానీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్, భారత రాష్ట్ర సమితి రాష్ట్ర యువనాయకులు ముఠా జై సింహ, డివిజన్ అధ్యక్షులు ముడారపు రాకేష్ కుమార్, ముఠా నరేష్, పున్న సత్యనారాయణ, ఎర్రం శ్రీనివాస్ గుప్త, షేక్ జాంగిర్, జీవై గిరి, జి వెంకటేష్, బి కిరణ్ కుమార్, ఈ విటల్, టి యాదగిరి,హెచ్ హనుమంతు, ప్రభుష, సంతోష్, రవిశంకర్ గుప్త, చందు, క్యాత శ్రీనివాస్, కమర్ భాయ్, చలపతి, రచ్చ నరేష్, పాండు నాయక్, గోవర్ధన్, సందిరి గంగాధర్, కుమారస్వామి, విజయ్, రహమాన్, మిద్దె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుడి చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి

**జన సంఘర్షణ డెస్క్ ఏప్రిల్ 05**



స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా జూబ్లీ హిల్స్ నివాసంలో మహనీయుడి చిత్రపటానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. కుల వివక్ష, అంటరానితనం నిర్మూలనకు, దళితుల సామాజిక న్యాయం కోసం జగ్జీవన్ రామ్ జీవితాంతం పనిచేశారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తుచేసుకున్నారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో తెలంగాణలో సామాజిక న్యాయం, అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

# పాల్వంచ బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**పాల్వంచ, ఏప్రిల్ 05( జన సంఘర్షణ)**



కామారెడ్డి జిల్లా, పాల్వంచ మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శేఖర్ పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి నివాళి అర్పించారు. ఆయన సామాజిక సమానత్వం, దళితుల అభ్యున్నతి కోసం చేసిన కృషిని వివరించారు. ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# బాబు జగ్జీవన్ రామ్ సేవలో ఆదర్శం


**భిక్కనూర్, ఏప్రిల్ 05 ( జన సంఘర్షణ )**



కామారెడ్డి జిల్లా, బిక్కనుర్ మండలం, పెద్దమల్లారెడ్డీ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ సేవలు ఎంతో ఆదర్శమని పెద్ద మల్లారెడ్డి సర్పంచ్ సాయ గౌడ్ అన్నారు. ఆదివారం గ్రామ సచివాలయం ఆవరణంలో ఆయన జయంతి వేడుకలు నిర్వహించారు. బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ పాలకవర్గ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సమాజానికి మార్గదర్శకుడు జగ్జీవన్ రామ్

**దోమకొండ, ఏప్రిల్ 05 ( జన సంఘర్షణ )**



కామారెడ్డి జిల్లా, దోమకొండ మండలం సీతారంపల్లి గ్రామంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ.. ఆయన సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి దేశానికి మార్గదర్శకమన్నారు. యువత ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెన్నెల భానుశ్రీ సిద్ధరాములు, పాలకవర్గం, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో కేసీఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి ఖండన

◆ నల్ల బ్యాడ్జీలతో నిరసన



ఇల్లెందు ప్రతినిధి :(జన సంఘర్షణ)
గజ్వేల్‌లో మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు క్యాంప్ కార్యాలయంపై జరిగిన దాడిని ఖండిస్తూ దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి (జగదాంబ) సెంటర్ వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ..ప్రతిపక్ష నాయకునికి ప్రభుత్వం కేటాయించిన క్యాంప్ కార్యాలయంపై దాడి జరగడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. కుంటి సాకులతో దాడికి దిగుతూ ఆస్తులను ధ్వంసం చేయడం ప్రభుత్వ ఆస్తులపై దాడి చేయడమే కాకుండా, తెలంగాణ రాష్ట్ర గౌరవాన్ని దెబ్బతీయడమేనని పేర్కొన్నారు. ఇది కేవలం ఒక వ్యక్తిపై కాకుండా యావత్ తెలంగాణ ప్రజలపై జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి స్వయంగా హోం శాఖను నిర్వహిస్తున్నప్పటికీ, పట్టపగలు ఇలాంటి ఘటనలు జరగడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు గూండాల మాదిరిగా ప్రవర్తిస్తూ ప్రైవేట్ సైన్యంలా వ్యవహరిస్తుంటే పోలీసులు ప్రేక్షక పాత్రలో ఉండటం బాధాకరమని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధి పథంలో ప్రశాంతంగా ముందుకు సాగుతుండగా, ఇటువంటి ఘటనలు రాజకీయ వైఫల్యాలను దాచిపెట్టేందుకు చేస్తున్న చిల్లర ప్రయత్నాలేనని రాజేందర్ ఆరోపించారు. వందల మంది చూస్తుండగానే మాజీ ముఖ్యమంత్రి కార్యాలయంపై దాడి జరగడం ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తోందని అన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తులను వెంటనే గుర్తించి అరెస్టు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం పట్టణ అధ్యక్షులు మహ్మద్ అబ్దుల్ జబ్బార్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ఎస్. రంగనాథ్, సిలివేరు సత్యనారాయణ, శీలం రమేష్, ఎస్కే అబ్దుల్ నబీ, భావ్ సింగ్, దేరంగుల పోశం, సుందరగిరి శ్రీనివాస్, దాస్యం ప్రమోద్, ఎస్కే గాజీ, మాజీ కౌన్సిలర్ వాసు, 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య, లక్ష్మీనర్సయ్య, నారపాక వసంతరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే సన రాజేష్, కొక్కు సరిత, నారాయణమ్మ, బజారు సత్యనారాయణ, టీ. మహేష్, రాచపల్లి శ్రీను, ఎం. ఉపేందర్, పెర్కపల్లి శ్రీను, ఎస్కే ఇమ్రాన్, గోల్డ్ ఇమ్రాన్, రసూల్, కిషన్ పాసి, లలిత్ పాసి మరియు పట్టణ, మండల కార్యకర్తలు హాజరయ్యారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు..




బోధన్: ఏప్రిల్ 05 జన సంఘర్షణ
బోధన్ పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీ ముందు కంకర కుప్పకు గుద్దుకొని ఒకరు తీవ్రగాయాలయ్యాయి. ఆమెను బోధన్ జిల్లా ఆస్పత్రి 108 ద్వారా ఆస్పత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. వారు బోధన్ పట్టణంలోని 30 కోట్ వాసులుగా అని చెప్తున్నారు. ఆమెకు తీవ్ర గాయాలు తలక్ అయినట్లు స్థానికులు చెబుతున్నారు.

## అన్నారం గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు..

బీర్కూరు :ఏప్రిల్ 05 (జనసంఘర్షణ)



అన్నారం గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవితా పండరి, ఉపసర్పంచ్ నీరడి సాయిలు, సెక్రెటరీ, కారోబార్, బాబు జగ్జీరావు అధ్యక్షులు, సభ్యులు గ్రామ ప్రజలు కలిసి జయంతిని ఘనంగా నిర్వహించారు.

# చేతికొచ్చిన పంట రాలిపోయె.. అప్పుల ఊబిలో కౌలు రైతులు!





◆ వడగండ్ల వాన బీభత్సం. హుంసా, ఖాజాపూర్, మందర్నా గ్రామాల్లో
◆ వరి, అరటి, మామిడి మొక్కజొన్న పంటలకు భారీ నష్టం.
◆ సుమారు 1000 ఎకరాల్లో వరి పంట రాళ్లవానకు దెబ్బతింది.
◆ మందర్నాలో ఇసుక తుఫాన్‌తో కూడిన ఈదురుగాలులు రావడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు.
◆ రాళ్లవానకు మామిడి పంట 100 ఎకరాల్లో నేలమట్టమయ్యింది.

బోధన్ : ఏప్రిల్ 05 జన సంఘర్షణ
నిజామాబాద్ జిల్లా సాలూరు మండలంలో అకాల వర్షం, వడగండ్ల వాన బీభత్సం. హుంసా, ఖాజాపూర్, మందర్నా గ్రామాల్లో వరి, మామిడి పంటలకు భారీ నష్టం. చేతికొచ్చిన పంట రాలిపోయె.. అప్పుల ఊబిలో కౌలు రైతులు! బోదన్ నియోజకవర్గ పరిధిలోని సాలూరు మండలంలో శనివారం రాత్రి వడగండ్ల వాన కురియడంతో వివిధ పంటలకు భారీ నష్టం వాటిల్లింది. అకాల వర్షం రైతులను నిండా ముంచేసింది. మండలంలోని హుంసా, ఖాజాపూర్, మందర్నా గ్రామ శివారులో వడగండ్లతో కూడిన వర్షం కురడంతో చేతుకొచ్చిన వరి పంట, మామిడి పంటలు బాగా నష్టపోయాయి. కోత దశలో ఉన్న వరి రైతుకు ఊరే మిగిలింది. సుమారు 1000 ఎకరాల్లో వరి పంట రాళ్లవానకు దెబ్బతింది. వడగండ్ల వాన కురియడంతో దాన్ని పూర్తిగా రాలిపోయి పంట నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు చేసి పెట్టుబడి పెట్టి కొద్ది రోజుల్లో చేతికొచ్చిన పంటను కోసి వచ్చిన ధాన్యాన్ని విక్రయించి అప్పులు తీరుద్దాం అనుకున్న రైతులకు కన్నీళ్లు మిగిల్చాయి. రైతుల ఆశలపై అకాల వర్షం పిడుగుల దాపురించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మందర్నా లో ఇసుక తుఫాన్ తో కూడిన ఈదురుగాలు రావడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. గ్రామంలో కుస్తీ పోటీలు నిర్వహిస్తుండగా ఒక్కసారిగా ఇసుక తుఫాన్ చెలరెగడంతో కుసి పోటీలను వదిలేసి ఇళ్లల్లోకి పరుగులు తీశారు. ఈదురు గాలులు రాళ్లవానకు మామిడి పంట 100 ఎకరాల్లో నేలమట్టమయ్యింది. మామిడి తోటలను కౌలుకు తీసుకున్న వ్యాపారస్తులకు సైతం భారీగా నష్టం వాటిల్లినట్లు బాధిత రైతులు వాపోతున్నారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు తమను అన్ని విధాలుగా ఆదుకోవాలని బాధిత రైతులు వ్యాపారస్తులు డిమాండ్ చేస్తున్నారు.



### కౌలు రైతులకు భారీ నష్టం

ఎకరాకు 32 బస్తాల చొప్పున కౌలు ఒప్పందం కుదుర్చుకొని వ్యవసాయం చేస్తున్నామని కౌలు రైతులు పేర్కొన్నారు. వడగండ్ల వాన అకాల వర్షంతో చేతికొచ్చిన వరి పంట పూర్తిగా నేలమట్టమవ్వ డంతో పెట్టుబడి తెచ్చిన అప్పులు, పట్టాదారుకు చెల్లించాల్సిన కౌలును ఎలా తీర్చాలని కౌలు రైతులు కన్నీళ్ల పర్యంతమౌతున్నారు. వందల ఎకరాల్లో వరి నేలమట్టం.. మందర్నాలో ఇసుక తుఫాన్ కలకలం బోధన్ మండలంలోని సాలూర మరియు పరిసర గ్రామాల్లో (ఖాజాపూర్, హున్నా, మందర్నా) శనివారం సాయంత్రం అకస్మాత్తుగా కురిసిన భారీ వడగండ్ల వర్షం, ఈదురు గాలులు రైతులను కోలుకోలేని దెబ్బతీశాయి. చేతికొచ్చిన వరి, మొక్కజొన్న, కూరగాయల పంటలు నేలమట్టమవ్వడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.ముఖ్య వివరాలు:పంట నష్టం: భారీగా కురిసిన వడగండ్ల వల్ల పొలాల్లోని వరి పంట నేలరాలగా, సాగులో ఉన్న కూరగాయలు, మొక్కజొన్న పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి.ప్రాంతాలు: సాలూరతో పాటు ఖాజాపూర్, హున్నా, మందర్నా గ్రామాల్లో వడగండ్ల ప్రభావం తీవ్రంగా ఉంది.వాతావరణం: అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో కూడిన బలమైన గాలులు వీచాయి.రైతుల ఆవేదన: చేతికొచ్చిన పంట కళ్లముందే నష్టపోవడంతో, ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు, హరిత విప్లవ రూపశిల్పి, ప్రముఖ రాజనీతిజ్ఞుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి.

బీర్కూరు: ఏప్రిల్ 05 (జనసంఘర్షణ)



స్వాతంత్ర్య సమరయోధుడు, హరిత విప్లవ రూపశిల్పి, ప్రముఖ రాజనీతిజ్ఞుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఏంజెపి కళాశాల నందు నిర్వహించడం జరిగింది. కార్యాక్రమలో ఇంటర్ మీడియట్ నోడల్ ఆఫీసర్ షేక్ సలాం సార్ పాల్గొన్నారు.

## భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రాం జయంతి..

బాన్సువాడ:ఏప్రిల్ 05 (జనసంఘర్షణ)



స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రాం జయంతి..సందర్భంగా బాన్సువాడ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ సమీపంలో ఉన్న ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## శేట్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు లక్ష రూపాయల డ్యూయల్ బెంచీల విరాళం




లింగంపేట్:ఏప్రిల్ 05 (జనసంఘర్షణ)
లింగంపేట్ మండలంలోని శెట్పలి జిల్లా పరిషత్ పాఠశాలకు సికింద్రాబాద్ జూనియర్ ఛాంబర్ చారిటబుల్ ట్రస్ట్, జూనియర్ ఛాంబర్స్ ఇంటర్నేషనల్ ట్రస్ట్ యాజమాన్యం సంయుక్తంగా లక్ష రూపాయలు విలువ గల 30 డ్యూయల్ డెస్క్ బెంచిలు విద్యార్థులు కూర్చోవాటానికి జేసీఐ ట్రస్ట్ అధ్యక్షులు నాగ శ్రీధర్, జేసీఐ ప్రెసిడెంట్ రవళి సోమ వితరణ చేయడం జరిగింది. ఈ సందర్బంగా విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి నాగ శ్రీధర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ఉన్న విద్యార్థులకు సహాయం చేయటం మాకు చాల సంతృప్తిని ఇస్తుంది అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని అభివృద్ధి చెందితే మా సహాయానికి అర్థం పరమార్థం ఉంటుంది అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసుధ మాట్లాడుతూ మా పాఠశాలకు 30 డ్యూయల్ డెస్కు కావాలని ట్రస్ట్ వారిని అడిగిన వెంటనే స్పందించి వితరణ చేయడంతో సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమానికి నాగ శ్రీధర్ బూరుగు ఎస్‌జేసీ ప్రెసిడెంట్ సికింద్రాబాద్ జూనియర్ ఛాంబర్, రవళి సోమ జేసీఐ ప్రెసిడెంట్ జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్, ప్రతిక్ పార్ని జేసీఐ వైస్ ప్రెసిడెంట్, శిరీష్ జవ్వాజి ఎస్‌జేసీ సెక్రటరీ సాయి సాత్విక్, జేసీఐ సెక్రెటరీ, నవీన్ మజ్జెటి, ఎస్‌జేసీ ట్రెజరరీ, సతీష్ మరియాల జేసీఐ ట్రెజరరీ, సతీష్ బెజుగం ఎస్‌జేసీ ప్రాజెక్ట్ చైర్మన్ ఎల్ఎఫ్ఎల్‌హెచ్ఎం శ్రీదేవి ఎంపీపీఎస్ టెక్రియల్. అలాగే జెడ్పీహెచ్ఎస్ శెట్పల్లి పాఠశాల సిబ్బంది రవి, హరి కిషన్, అశోక్, మంగమ్మ, కవిత, రాజేష్, సంతోష్ కుమార్, సీఆర్పీ పడమటి రాజు పాల్గొన్నారు.

## ఇసుక టిప్పర్లు పట్టివేత



బోధన్ : ఏప్రిల్ 05 జన సంఘర్షణ
బోధన్ పట్టణంలోని బాబా గార్డెన్ వద్ద ఆదివారం ఉదయం 5.45 గం. లకు సాలూర నుండీ బోధన్ పట్టణానికి వస్తుండగా టిప్పర్ ను అక్రమముగా ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్‌ను బాబా గార్డెన్ దగ్గర పట్టుకొని బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు బోధన్ ఎమ్మార్వో విటల్ ఒక ప్రకటనలో తెలిపారు. టిప్పర్‌ను కేసు నమోదు అయినట్లు బోధన్ పట్టణ హెచ్ఓ వెంకట నారాయణ తెలిపారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం తెలుగు దినపత్రిక
సోమవారం
06 ఏప్రిల్ 2026

# ముకుందాపురం సమీపంలో భారీ రోడ్డు ప్రమాదం

◆ ఇద్దరి పరిస్థితి విషమం

ఇల్లెందు ప్రతినిధి (జన సంఘర్షణ )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం ముకుందాపురం సమీపంలో ఆదివారం పొద్దున 9: 30 నిమిషాలకు జరిగిన రోడ్డు ప్రమాదం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. బయ్యారం వైపు నుంచి వస్తున్న ఆటో, ఇల్లెందు వైపు నుంచి వెళ్తున్న కారును అతివేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల వివరాల ప్రకారం, రెండు వాహనాలు వేగంగా ప్రయాణిస్తుండగా నియంత్రణ కోల్పోయి ఎదురెదురుగా ఢీకొన్నట్లు తెలిపారు. ఢీకొన్న ప్రభావం తీవ్రంగా ఉండటంతో ఆటో, కారు రెండూ దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్రమైన గాయాలు కాగా, వారి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని సమాచారం. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వారిని బయటకు తీసి, తక్షణమే ఇల్లెందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. గాయపడిన వారి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం ఇతర ఆసుపత్రికి తరలించే అవకాశమున్నట్లు తెలిసింది. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి, వాహనాలను పక్కకు తరలించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. ప్రమాదానికి అతివేగమే ప్రధాన కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. రోడ్లపై వాహనదారులు జాగ్రత్తగా, నియంత్రిత వేగంతో ప్రయాణించాలని పోలీసులు సూచిస్తున్నారు.

# హైవే రోడ్లపై ధాన్యం ఆరబెట్టవద్దు..

◆ హైవే అథారిటీ రైతులకు అవగాహన కల్పించకపోవడం నిర్లక్ష్యం.
◆ నిండుపానాలు బలవుతున్న పట్టించుకోని అధికారులు.
◆ ఆచన్పల్లి రోడ్డుకు ఒకవైపు బ్రాడ్ గేట్లు వేసి ఆరబెడుతున్నారు.
◆ కేజీలు పెట్టి అడ్డుగా పెట్టి వరి ని ఆరబెడుతున్నారు.

బోధన్ :ఏప్రిల్ 05 జన సంఘర్షణ

గత సంవత్సరం బర్దపూర్ గ్రామానికి చెందిన ఓ రైతు వరి కుప్పకు గుద్దుకొని అక్కడికక్కడే మృతి చెందారు. అలాగే చాలా సంఘటనలు ఈ ప్రాంతాల్లో జరుగుతున్నాయి కాబట్టి అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆరోపిస్తున్నారు. నేషనల్ హైవే రోడ్లపై వరి ధాన్యాలు ఆరబెట్టడం వలన జరుగుతున్న ప్రమాదాల జరుగుతున్నాయి. రోడ్డుకు ఒకవైపు బ్రాడ్ గేట్లు వేసి కేజీలు పెట్టి అడ్డుగా పెట్టి వరిని ఆరబెడుతున్నారు. బోధన్ పట్టణంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయం సమీపంలో హైవే ఒకవైపు బ్రాడ్ గేట్లు కేజీ వీళ్లను అడ్డుపెట్టి వారి ధాన్యాన్ని ఆరబెడుతున్నారు. పలువురు ప్రశ్నిస్తే ఎదురుగా మాట్లాడుతురని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి వారిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికేతరాలు స్థానికులు రుద్రవించారు ప్రముఖులు పలువురు ఆరోపించారు. ఇలాంటి వారిపై తగు చర్యలు తీసుకోవాలన్నారు ప్రతిసారి ఇలాగే చేస్తున్నారని రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని పలు ప్రమాదాలు గురవుతున్నామని స్థానికులు ఆరోపించారు. అధికారులు ఉషకాలంలో స్పందించి ఈ బోధన్ పట్టణంలోని ఆచన్పల్లి, పందు ఫారం వరకు వరి ఆరబెట్టకుండా చూడాలని పోలీసులు, అధికారులకు ఆచన్పల్లి వాసులు డిమాండ్ చేస్తున్నారు. రైతులకు హైవే పెట్రోలింగ్ సిబ్బంది రైతులకు అవగాహన కల్పించకుండా ప్రమాదాలు జరుగుతున్నాయి. స్థానికుల ఆరోపిస్తున్నారు. హైవే ఆ పార్టీ వారు వారి ఆరబెట్టే పత్తి రైతుకు అవగాహన కల్పించాలని లేదంటే కేసులు పెడతామని అవగాహన కల్పించి వారిని వారి ధాన్యాన్ని ఆరబెట్టకుండా పలు చర్యలు తీసుకోవాలని స్థానికులు



తెలిపారు. పాణాలు పోతే రావంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం సాయంత్రం బోధన్ పట్టణానికి చెందిన 30 కోట్ చెందిన ఒక బైకు బైక్ పై నుండి ఇద్దరు పడే తీవ్ర గాయాలు పాలయ్యారు. ఇకనైనా అధికారులు స్పందించి వారిపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు ఆరోపిస్తున్నారు.

# 2027 డిసెంబర్ నాటికి తెలంగాణ హైకోర్టు నూతన భవనం సముదాయం నిర్మాణాలను పూర్తి చేస్తాం

◆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్/ఏప్రిల్ 5/(జన సంఘర్షణ)




2027 డిసెంబర్ నాటికి తెలంగాణ హైకోర్టు నూతన భవన సముదాయాల నిర్మాణాలను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైకోర్టు కొత్త భవన సముదాయ నిర్మాణంతో పాటు రాష్ట్రంలోని వివిధ నగరాలు, పట్టణాల్లో 49 కోర్టులు, నివాస భవనాల నిర్మాణ ప్రాజెక్టులను కూడా చేపడుతున్నట్టు చెప్పారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జోన్-2 నూతన భవన నిర్మాణ పనులకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ శంకుస్థాపన చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ ఎస్ వెంకటనారాయణ భట్టి, జస్టిస్ అలోక్ ఆరాధే, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌తో పాటు ఇతర న్యాయకోవిదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "2023 డిసెంబర్‌లో మా ప్రభుత్వం ఏర్పడినప్పుడు తీసుకున్న మొదటి నిర్ణయాల్లో హైకోర్టుకు కొత్త భవన సముదాయాన్ని నిర్మించాలన్న నిర్ణయం ఒకటి. అందుకోసం రాజేంద్రనగర్‌లో 100 ఎకరాలకు పైగా భూమిని కేటాయించాం. భవనాల కోసం జోన్-1లో ఇప్పటికే ప్రారంభించిన పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ రోజు జోన్-2లో నివాస భవనాలకు ఈరోజు శంకుస్థాపన చేసుకున్నాం. వీటి నిర్మాణాలను డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయాలని మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది" అని చెప్పారు.న్యాయవ్యవస్థకు అత్యుత్తమ సౌకర్యాలు అందించడం కార్యనిర్వాహక విభాగం బాధ్యతగా భావిస్తున్నాం. ఇక్కడ నిర్మించబోయే భవనం దేశంలోనే అతిపెద్ద హైకోర్టు సముదాయాల్లో ఒకటిగా మాత్రమే కాకుండా, ఆధునికత, మౌలిక వసతుల పరంగా ఒక ప్రమాణంగా నిలుస్తుంది. ప్రజాస్వామ్యంలో శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలు పరస్పర ఆధారపడి, గౌరవంతో పనిచేస్తాయి. సాధారణ పౌరుడు న్యాయం కోసం చివరగా ఆశ్రయించేది న్యాయస్థానాన్నే. అలాంటి న్యాయస్థానానికి కావలసిన భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం జీవితంలో నాకు లభించిన ఒక గొప్ప అవకాశంగా భావిస్తా" అని అన్నారు. "కొత్తగా నిర్మించే హైకోర్టు సమాజానికి, ప్రజాస్వామ్యానికి ఒక ప్రతీకగా నిలుస్తుంది. ఇది పేదలు, బలహీనులు న్యాయం కోసం వచ్చే వారికి వేదికగా నిలుస్తుంది. రాబోయే వంద సంవత్సరాల పాటు పేదలు, బలహీనులు, అణగారిన వర్గాలు న్యాయం కోసం ఈ మందిరానికి వస్తారు. దేశంలో ఒక దేవాలయం, మసీదు, చర్చి, గురుద్వారా నిర్మించడం గొప్ప విషయం. కానీ ఒక కోర్టు సముదాయం నిర్మించడమంటే, అందుకోసం ప్రత్యేకంగా ప్రాంగణం సృష్టించడమంటే, దీన్ని ప్రజలందరి కోసం నిర్మించే ఒక పవిత్ర ఆలయంగా భావిస్తా" అని ముఖ్యమంత్రి చెప్పారు. "ఇదొక ప్రత్యేకమైన సందర్భం. భారతదేశంలోని అగ్రశ్రేణి న్యాయ మేధావులతో కలిసి కార్యక్రమంలో పాల్గొనడం గౌరవంగా ఉంది. ఇలాంటి సందర్భం చాలా అరుదుగా వస్తుంది. దేశంలోనే అతిపెద్ద హైకోర్టు భవన సముదాయమే కాకుండా అత్యున్నత ప్రమాణాలు, మౌలిక సదుపాయాలతో నిర్మిస్తున్నాం. ఈ భవన సముదాయం కేవలం నిర్మాణం కాదు. ఇది మా ప్రభుత్వ ప్రజాస్వామ్య విలువలకు ప్రతిబింబం. అన్ని వ్యవస్థలు పరస్పర గౌరవంతో, సహకారంతో పనిచేయాలని మేం విశ్వసిస్తాం. న్యాయవ్యవస్థ పట్ల మా ప్రభుత్వం అత్యున్నత గౌరవాన్ని ఇస్తుంది. ఇది హైదరాబాద్‌కు ఒక సుదినం. వచ్చే శతాబ్దం కోసం ఒక అద్భుతమైన భవనాన్ని, ప్రజా జీవితానికి ఒక కీలకమైన స్థంభాన్ని నిర్మించడానికి ఒక అడుగు వేస్తున్న సందర్భం. న్యాయకోవిదులందరితో కలిసి ఇక్కడ ఉండటం అదృష్టంగా భావిస్తున్నా" అని ముఖ్యమంత్రి అన్నారు.

# బాబు జగ్జీవన్ రావు చూపిన బాటలో నడవాలి

ఎల్లారెడ్డి: ఏప్రిల్ 05 (జనసంఘర్షణ)



భారతదేశ మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రావ్ చూపిన బాటలో నడవాలని స్థానిక మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ప్రజలకు పిలుపునిచ్చారు. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం ఆయన ఎంతో కృషి చేశారని చెప్పారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు మరువలేమన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ కౌన్సిలర్లు సిద్ధి శ్రీధర్ గుప్తా, నాయకులు ప్రశాంత్ గౌడ్, రఫిక్, తమల శ్యామ్, దశరథం, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నస్రుల్లాబాద్‌లో విరాట్ హిందు సమ్మేళనం భారీ ర్యాలీ..

◆ శ్రీరామ సేవాసమితి , హిందు పరిరక్షణ కమిటీ

ఏప్రిల్ 05 (జనసంఘర్షణ)



నస్రుల్లాబాద్ మండలం కేంద్రంలో శ్రీరామ సేవాసమితి, హిందూ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం విరాట్ హిందూ సమ్మేళనం భారీ ర్యాలీ నిర్వహిఽంచారు. నస్రుల్లాబాద్ ఎక్స్ రోడ్డు నుంచి గ్రామంలోని శ్రీ రామ ఆలయం వరకు భారీ హిందూ సమ్మేళన ర్యాలీ కూడా సాగింది. హిందు వాహిని భక్తులు, శ్రీరామ సేవకులు, హనుమాన్ సేవకులు ఈ విరాట్ ఇందు సమ్మేళనం భారీ ర్యాలీలో పాల్గొన్నారు. పెద్ద ఎత్తున మహిళలు మంగళ హారతులతో ఈ ర్యాలీలో పాల్గొన్నారు. అడుగు అడుగున ఈ ర్యాలీకి గ్రామంలో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. బోలో భారత్ మాతాకీ జై.. బోలో భారత్ మాతాకీ జై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జై శ్రీరామ్, జై హనుమాన్ అంటూ నినాదాలతో నస్రుల్లాబాద్ పురవీధులు వీధులు మారి మోగిపోయాయి. కాషాయ వర్ణంతో గ్రామం మారిపోయింది. ఎక్కడ చూస్తా కాషాయం జండాలతో దర్శనం ఇచ్చాయి. పెద్ద ఎత్తున మహిళలు, యువకులు, పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతానికి కారకులు అయ్యారు. భారీ ఊరేగింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తుగా పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

# ఘనంగా పాత లింగాలలో ముఖ్య కార్యకర్తల సమావేశం

ఇల్లందు ప్రతినిధి:( జన సంఘర్షణ)



ఇల్లందు నియోజకవర్గం కామేపల్లి మండలం పాత లింగాలలో మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత పటిష్టం చేయాలంటే ప్రతి కార్యకర్త కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం ద్వారా ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి మాట్లాడుతూ..నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి, ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్నామని చెప్పారు. రాబోయే రోజుల్లో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పార్టీకి మరింత మద్దతు సాధించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఇతర ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారి సమిష్టి సహకారంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

# ఉచిత గాలికుంటు టీకాలు సద్వినియోగం చేసుకోవాలి

◆ మండల పరిషత్ వైద్యులు.. డాక్టర్ సురేష్ కుమార్

పోతంగల్ /ఏప్రిల్ 5/(జన సంఘర్షణ)



కోటగిరి మండలం ఏక్లాస్పూర్ లో ఆవు, గేదె జాతి 3 నెలల పైన వయసు గల పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధినిరోధక టీకాల పంపిణీ స్థానిక సర్పంచ్ ఈర్వంతరావు పటేల్ చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో పశువైద్యులు డాక్టర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత గాలికుంటు టీకాలను పశు పెంపకం దారులు వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇర్వంత్ రావ్ పటేల్, సిబ్బంది సుధీర్ గౌడ్, అటెండర్లు భాస్కర్, సతీశ్, గోపాల మిత్ర రాము, పశు పెంపకందార్లు పాల్గొన్నారు.

# గురుకుల కళాశాలను సందర్శించిన జిల్లా నోడల్ అధికారి

మద్నూర్/ఏప్రిల్ 5/(జన సంఘర్షణ)

మద్నూర్ మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల బాలుర జూనియర్ కళాశాలను కామారెడ్డి జిల్లా ఇంటర్మీడియెట్ డిఐఈఓ (జిల్లా ఇంటర్ విద్యానోడల్ అధికారి) షేక్ సలీం ఆకస్మికంగా సందర్శించారు. ఇంటర్మీడియెట్ కు సంబంధించిన ఇంటర్ విద్యార్థుల అడ్మీషన్ రిజిస్టర్ ను పరిశీలించారు. వచ్చే విద్యా సంవత్సరానికి కావలసిన అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఇంటర్మీడియెట్ కు సంబంధించిన అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. ఇంటర్మీడియెట్ బోధన తరగతి గదులను, ప్రాక్టికల్స్ కోసం సిద్ధం జేసిన భౌతిక రసాయన జీవ జంతు శాస్త్రాల ప్రయోగశాలలను పరిశీలించారు. అదేవిధంగా కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించారు. రాబోయే విద్యా సంవత్సరానికి కావాల్సిన అన్ని వసతులను కల్పించాలని సూచించారు. యంపీసీ, బైపీసీ ఆంగ్లమీడియంలో మంచి ప్రావీణ్యం గల విద్యార్థులను ఎంపిక జేసుకోవాలని చెప్పారు.



ఆయనతోపాటు ప్రిన్సిపాల్ ఏ సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్, ప్రముఖ పద్యకవి డా బి.వెంకట్, అధ్యాపకులు - కే సంతోశ్, దత్తాత్రేయ, జే గణేశ్, నాగరాజు, శివకళ, మనోహర్, శివాజీ ,ఉమాకాంత్ తదితరులున్నారు.

# సింగరేణి 'భీమా' కార్మికుడి' ప్రాణానికి పది లక్షల రక్షణ!

◆ సింగరేణి 'భరోసా'పై కొండి కుమారస్వామి హర్షం

ఇల్లందు ఏప్రిల్ 05 (జన సంఘర్షణ)

నల్లబొగ్గు గనిలో నిరంతరం శ్రమిస్తూ దేశానికి వెలుగులు పంచుతున్న సింగరేణి కార్మికుల సామాజిక భద్రతలో ఒక నూతన అధ్యాయం మొదలైంది. ప్రమాద మరణాలకే పరిమితం కాకుండా, చరిత్రలో తొలిసారిగా సహజ మరణానికి కూడా రూ. 10 లక్షల ఉచిత బీమాను వర్తింపజేస్తూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో కుదిరిన ఒప్పందం ఏప్రిల్ 1 నుండి అమలులోకి రావడం కార్మిక లోకానికి కొండంత అండగా నిలిచింది. ఈ చారిత్రాత్మక నిర్ణయంపై సింగరేణి మాజీ కార్మికుడు, ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మొదటి ప్రయత్నంలోనే వార్డు మెంబర్గా ఘనవిజయం సాధించి



ప్రజాసేవలో దూసుకుపోతున్న కొండ కుమారస్వామి హర్షం వ్యక్తం చేశారు. కార్మికుడి కష్టాన్ని గుర్తించి, వారి కుటుంబాలు రోడ్డున పడకుండా యాజమాన్యం తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమని ఆయన కొనియాడారు. ఉత్పత్తి లక్ష్యాలతో పాటు కార్మికుని ప్రాణానికి విలువనిచ్చే ఇలాంటి సంక్షేమ పథకాలు మరిన్ని రావాలని, అప్పుడే గని కార్మికుడి జీవితానికి నిజమైన భద్రత లభిస్తుందని కుమారస్వామి ఈ సందర్భంగా విశ్లేషించారు. దశాబ్దాల నిరీక్షణ తర్వాత కార్మిక పక్షపాతిగా సంస్థ తీసుకున్న ఈ ముందడుగు, వేలాది కుటుంబాల్లో వెలుగులు నింపుతుందనడంలో సందేహం లేదు.

# అత్తాపూర్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో 'పవర్‌ఫ్లిక్ బ్యాడ్మింటన్ అకాడమీ' ప్రారంభం

◆ యువతేజం అభిలాష్ సారథ్యంలో బ్యాడ్మింటన్ అకాడమీ

హైదరాబాద్,అత్తాపూర్ ఏప్రిల్ 05 (జన సంఘర్షణ)

క్రీడల పట్ల అపారమైన మక్కువ, పట్టుదలే లక్ష్యంగా 25 ఏళ్ల యువ కిశోరం సోమారం అభిలాష్ అట్టాపూర్ వేదికగా సరికొత్త క్రీడా విప్లవానికి శ్రీకారం చుట్టారు. అట్టాపూర్ పరిధిలోని నలంద నగర్, శ్రీమల్లెనగర్ కాలనీలో అత్యాధునిక వసతులతో ఏర్పాటు చేసిన పవర్‌ఫ్లిక్ బ్యాడ్మింటన్ అకాడమీని మాజీ ఎమ్మెల్యే చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. చిన్న వయసులోనే బ్యాడ్మింటన్ క్రీడపై ఉన్న ప్యాషన్‌తో, కేవలం క్రీడలనే కెరీర్‌గా కాకుండా, భావితరాలకు మెరుగైన శిక్షణ అందించాలనే లక్ష్యంతో అభిలాష్ ఈ అకాడమీని నెలకొల్పడం విశేషం.బ్యాడ్మింటన్ క్రీడపై ఉన్న ప్రత్యేక ఆసక్తితో అభిలాష్ ఈ అకాడమీలో అంతర్జాతీయ స్థాయి ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య గుర్తింపు పొందిన కోర్టులను ఏర్పాటు చేశారు. క్రీడాకారుల సౌకర్యార్థం రోజులో 24 గంటల పాటు ఆడుకునే వెసులుబాటు కల్పించడం ఇక్కడి ప్రధాన విశేషం. ఈ సందర్భంగా నిర్వాహకులు అభిలాష్ మాట్లాడుతూ.. క్రీడాకారుల నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు ఇక్కడ స్పెషల్ కోచింగ్ సదుపాయం ఉందని, ప్రొఫెషనల్ ప్లేయర్లకే కాకుండా క్రీడాభిమానులు తమ ఖాళీ సమయాల్లో ఆడుకోవడానికి బుకింగ్ సౌకర్యం కూడా కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని, ఇంత చిన్న వయసులోనే క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్న




అభిలాష్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

# బడుగుల ఆశాజ్యోతి జగ్జీవన్ రామ్

◆ 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ ఘన నివాళి

ఇల్లందు ఏప్రిల్ 05 (జన సంఘర్షణ)



భారతదేశ గతిని మార్చిన అపర మేధావి, బడుగు బలహీన వర్గాల దశాబ్దాల చీకట్లను చీల్చిన మహనీయుడు బాబు జగజ్జీవన్ రామ్ అని, ఆయన చూపిన మార్గం నేటి తరానికి దిక్సూచి అని 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ ఉద్ఘాటించారు. ఆదివారం ఇల్లందు పట్టణంలోని 22వ వార్డులో నియోజకవర్గ ఇన్చార్జి మంద కుమార్ అధ్యక్షతన నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలలో శివ కిరణ్ ప్రధాన వ్యక్తిగా పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేవలం ఒక వర్గానికే పరిమితం కాకుండా, దేశ ఉప ప్రధానిగా అఖండ భారతావని అభివృద్ధికి జగ్జీవన్ రామ్ చేసిన కృషి నీ కొనియాడారు. నాలుగు దశాబ్దాలకు పైగా కేంద్ర మంత్రిగా వివిధ కీలక శాఖల్లో పనిచేసి, అత్యధిక కాలం క్యాబినెట్ మంత్రిగా రికార్డు సృష్టించిన ఆయన పరిపాలనా దక్షతను నేటి రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర సమరయోధుడిగా, సామాజిక విప్లవకారుడిగా ఆయన వేసిన అడుగులు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని, ఆయన ఆశయ సాధనే లక్ష్యంగా తాము వార్డు అభివృద్ధిలో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. టీఎంహెచ్‌డీ రాష్ట్ర అధ్యక్షుడు కొరిపల్లి శ్రీనివాస్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవి నాయక్ సహా పలువురు ప్రముఖులు పాల్గొని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి!

◆ పీడిత గళం.. అరుణోదయ సమరం

ఇల్లందు ఏప్రిల్ 04 (జన సంఘర్షణ)



అణచివేతపై అక్షరాయుధమై, ఐదు దశాబ్దాలుగా పీడిత వర్గాల గొంతుకగా నిలుస్తున్న అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య 7వ రాష్ట్ర మహాసభల నగారా మోగింది. ఈ నెల 10, 11 తేదీల్లో హైదరాబాద్ వేదికగా జరగనున్న ఈ చారిత్రాత్మక సభల గోడపత్రికను శనివారం ఇల్లందు మండలం పోచారంలో న్యూడెమోక్రసీ మండల సహాయ కార్యదర్శి మోతిలాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేవలం కళల ప్రదర్శన కోసమే కాకుండా, మారుతున్న సామాజిక పరిస్థితుల్లో ప్రజాస్వామ్య విలువల రక్షణకు, భావి కర్తవ్యాల రూపకల్పనకు ఈ మహాసభలు దిక్సూచిగా నిలుస్తాయని స్పష్టం చేశారు. కళాకారులు సమాజ మార్పుకు మూలస్తంభాలని, ఐదు దశాబ్దాల సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన అరుణోదయ భవిష్యత్ ప్రస్థానానికి ఈ వేదిక పునాది వేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపసర్పంచ్ పాపయ్య, రాజాలు, శ్రీను తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో, ప్రజా పక్షపాతిగా నిలిచే ప్రతి ఒక్కరూ ఈ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక చైతన్యం కరువవుతున్న తరుణంలో, ఇలాంటి సభల ఆవశ్యకతపై ఈ కార్యక్రమం ఆలోచింపజేసింది.

# 40 ఏండ్లుగా మూసుకుపోయిన రహదారికి మోక్షం

మద్నూర్ /ఏప్రిల్ 5/(జన సంఘర్షణ)



దాదాపుగా 40 ఏళ్లుగా మూసుకుపోయిన రహదారికి ఎట్టకేలకు మోక్షం లభించింది. మండల కేంద్రంలోని ఎల్లమ్మ గల్లి నుండి అవల్గావ్‌కు వెళ్ళే దారికి సర్పంచ్ ఉషా-సంతోష్ మేస్త్రీ రోడ్డును నిర్మించారు. ఇంతకు ముందు ఈ దారి లేకపోవడంతో పొలాలకు వెళ్ళేవారు చుట్టూ తిరిగి వెళ్ళాల్సొచ్చేది. చాలాకాలంగా ప్రజలు, రైతులు ఈ రోడ్డు లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. తాజాగా సర్పంచ్ కృషితో ఈ మార్గం సుగమం అవ్వడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో, సర్పంచ్ ఉష సంతోషి మేస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర హైకోర్టు జోన్-2 నూతన భవన నిర్మాణం పనులకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శంకుస్థాపన

హైదరాబాద్ /ఏప్రిల్5/(జన సంఘర్షణ)



రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జోన్-2 నూతన భవన నిర్మాణ పనులకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ ఎస్. వెంకటనారాయణ భట్టి, జస్టిస్ అలోక్ ఆరాధే పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, జస్టిస్ పి. సామ్ కోషి, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుభాష్ రెడ్డి, హైకోర్టు న్యాయమూర్తులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ బి. శివధర్ రెడ్డి తో పాటు మాజీ న్యాయమూర్తులు, న్యాయకోవిదులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.వంద ఎకరాల్లో నిర్మించబడే జ్యుడీషియల్ సీటీలో భాగంగా హైకోర్టు జోన్ - 2 నూతన భవన నిర్మాణాలకు భూమిపూజ నిర్వహించడంతో పాటు ఈ సందర్భంగా భవన సముదాయాల నమూనాలతో ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను తిలకించారు.

# ప్రేమ పేరుతో మోసం.. వివాహితపై సామూహిక అత్యాచారం

కూకట్పల్లి /ఏప్రిల్ 5/(జన సంఘర్షణ



తెలంగాణ హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి, పంజాగుట్ట పరిధిలో లవ్ జిహాద్ పేరుతో ఒక దారుణమైన మోసం వెలుగులోకి వచ్చింది. నవాజ్ అనే వ్యక్తి తాను హిందువునని నమ్మించి, ఒక యువతిని ప్రేమ పేరుతో లోబరుచుకున్నాడు. 2025 జూన్‌లో వీరి వివాహం జరిగింది. పెళ్లి రోజు రాత్రే, నవాజ్ తన స్నేహితులు, సోదరులతో కలిసి యువతిపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డాడు. మత్తుమందు కలిపిన పానీయం ఇచ్చి, స్పృహ కోల్పోయిన తర్వాత ఈ ఘాతుకానికి ఒడిగట్టాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.

# ప్రజావాణికి వేళాయె అర్జీలతో రండి పరిష్కారం పొందండి!

కొత్తగూడెం ఏప్రిల్ 05 (జన సంఘర్షణ)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ వేదికగా సోమవారం నిర్వహించనున్న 'ప్రజావాణి' కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఉదయం 10:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ వినతుల స్వీకరణ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు తప్పనిసరిగా, సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ అంకిత్ కఠిన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు తమ సమస్యలను కేవలం మౌఖికంగా కాకుండా, లిఖితపూర్వక ఫిర్యాదుల రూపంలో తీసుకురావాలని, తద్వారా వాటిని సంబంధిత విభాగాలకు వేగంగా బదిలీ చేసి పరిష్కరించే వీలుంటుందని ఆయన స్పష్టం చేశారు. సామాన్యుడి గొంతుకకు వేదికగా నిలిచే ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ యంత్రాంగం నేరుగా ప్రజల ముంగిటకే వచ్చి స్పందించే ఈ అవకాశాన్ని వదులుకోవద్దని కలెక్టర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.



## భద్రాద్రి 'ఐదు' గ్రామాలపై తుమ్మల పోరు

**- అమిత్ షాకు కీలక లేఖ!**




భద్రాచలం ఏప్రిల్ 05 (జన సంఘర్షణ)

రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో కలిసిన భద్రాచలం పరిసర ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలన్న డిమాండ్ మరోసారి తెరపైకి వచ్చింది. ఈ మేరకు తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు రాసిన లేఖ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పాలనాపరమైన ఇబ్బందులతో పాటు, గిరిజనుల సామాజిక, ఆర్థిక సమస్యల పరిష్కారానికి ఆ ఐదు గ్రామాల విలీనమే ఏకైక మార్గమని ఆయన తన లేఖలో స్పష్టం చేశారు. కేవలం భౌగోళిక సరిహద్దుల మార్పు మాత్రమే కాకుండా, ప్రజల మనోభావాలతో ముడిపడి ఉన్న ఈ అంశాన్ని అత్యంత సున్నితమైనదిగా పరిగణించాలని, ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఇందుకు సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టాలని తుమ్మల విజ్ఞప్తి చేశారు. దశాబ్దాలుగా భద్రాచలంతో విడదీయలేని బంధం ఉన్న ఈ గ్రామాలను తిరిగి రాష్ట్రంలో కలపడం ద్వారానే ఆ ప్రాంత అభివృద్ధి సాధ్యమని, లేనిపక్షంలో గిరిజన ప్రాంతాల్లో అనిశ్చితి కొనసాగుతుందని మంత్రి తుమ్మల కేంద్రాన్ని కోరారు.

## రహదారిపై మృత్యుఘోష కారు-ఆటో భీకర ఢీ!

ఇల్లందు ఏప్రిల్ 05 (జన సంఘర్షణ)



మితిమీరిన వేగం ప్రాణాంతకంగా మారుతో ందనడానికి నిదర్శనంగా ఇల్లందు మండలంలోని ముకు ందాపురం ప్రధాన రహదారిపై ఆదివారం చోటుచేసుకున్న ఘోర ప్రమాదం స్థానికులను భయాం దోళనకు గురిచేసింది. ఇల్లందు నుండి మహబూబాబాద్ వెళ్తున్న కారు, బయ్యారం దిశగా వస్తున్న ఆటో అతివేగంతో ఎదురెదురుగా ఢీకొనడంతో ఆటో పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది. ఈ ప్రమాద ధాటికి వాహనాల్లో ప్రయాణిస్తున్న వారు తీవ్రంగా గాయపడగా, స్థానికులు వెంటనే స్పందించి వారిని చికిత్స నిమిత్తం ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రహదారి నిబంధనలను విస్మరించి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్న వాహనదారుల నిర్లక్ష్యంపై ప్రత్యక్ష సాక్షులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినప్పటికీ, వేగ నియంత్రణ పాటించకపోతే ఇలాంటి విషాదాలు పునరావృతమవుతూనే ఉంటాయని ఈ ఘటన మరోసారి హెచ్చరిస్తోంది.

## శ్మశాన వాటిక వివాదంపై ఎమ్మెల్యే స్పందన

**- అధికారులతో చర్చలు సఫలం**


ఇల్లందు ఏప్రిల్ 05 (జన సంఘర్షణ)



ఇల్లెందు పట్టణ శివారు ఇందిరానగర్ గ్రామపంచాయతీ పరిధిలో దహన సంస్కారాలను అటవీ శాఖ అధికారులు అడ్డుకోవడంపై స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య తక్షణమే స్పందించారు. ఈ సమస్యపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, అటవీ శాఖ అధికారులతో మాట్లాడి వివాదాన్ని పరిష్కరించాలని ప్రజాప్రతినిధుల బృందాన్ని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అటవీ శాఖ అధికారి వీరబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ రాము, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సైదులు, సర్పంచ్ లలిత వివాదాస్పద స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అధికారులతో జరిపిన చర్చల అనంతరం, దహన సంస్కారాల నిర్వహణకు అటవీ శాఖ సానుకూలత వ్యక్తం చేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధుల చొరవతో ఎట్టకేలకు స్మశాన వాటిక చిక్కుముడి వీడింది.

## చిన్నారుల వేడుకలో సందడి చేసిన పసుపులేటి వీరబాబు

**- కోయగూడెం సర్పంచ్ కుటుంబ వేడుకలో పాల్గొన్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు**



ఇల్లందు ఏప్రిల్ 05 (జన సంఘర్షణ)

బొజ్జాయిగూడెం గ్రామంలోని కల్యాణ మండపంలో కోయగూడెం సర్పంచ్ బోస్ తనయుడి అన్నప్రాసన, కుమార్తె చెవుల కుట్టు మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య, కోరం సురేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శుభకార్యానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి చిన్నారులను ఆశీర్వదించారు. సర్పంచ్ బోస్ కుటుంబ సభ్యులకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వెనుకబడిన తరగతుల విభాగం జిల్లా కార్యదర్శి సైదులు, అఖిల భారత యువజన సమైక్య జిల్లా సంఘటనా కార్యదర్శి జర్పుల ఉపేందర్, పవన్ కుమార్, లావుడియా హరిలాల్, భానోత్ బాబు, వంశీతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. గ్రామాల్లో క్రీడలు, విద్యతో పాటు ఇటువంటి సామాజిక అనుబంధాలు పెరగాలని వారు ఆకాంక్షించారు. ఈ వేడుకకు భారీ సంఖ్యలో తరలివచ్చిన గ్రామస్తులు, బంధుమిత్రులతో బొజ్జాయిగూడెం ప్రాంతమంతా కోలాహలంగా మారింది.

## సంక్షేమ ఫలాలను అందిపుచ్చుకోండి

**- అర్హులందరూ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి**

**- కౌన్సిలర్ మెరుగు కార్తీక్**

ఇల్లందు ఏప్రిల్ 05 (జన సంఘర్షణ)

ప్రజా సంక్షేమమే పరమావధిగా, వార్డు అభివృద్ధిలో తనదైన ముద్ర వేస్తున్న ఇల్లందు 10వ వార్డు యువ కౌన్సిలర్ మెరుగు కార్తీక్ అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి ఉచిత విద్యుత్, పెన్షన్లు, గ్యాస్ సబ్సిడీ వంటి లబ్ధిని పొందాలనుకునే వారు వెంటనే స్పందించాలని కోరారు. ఈ మేరకు అభ్యర్థులు తమ దరఖాస్తులతో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను జతచేసి వార్డు కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండే కార్తీక్, ఏ ఒక్క అర్హుడు కూడా సమాచారం లేక పథకాలకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## అత్తామామల జ్ఞాపకార్థం షెడ్డు నిర్మించిన సర్పంచ్ ఉషా సంతోష్ మేస్త్రి

మద్నూర్/, ఏప్రిల్ 5/(జన సంఘర్షణ)

మద్నూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఉషా సంతోష్ తమ అత్త మామలు పార్వతి బాయి, ఉల్లాజీ జ్ఞాపకార్థం తహశీల్దార్ కార్యాలయ ఆవరణంలో ప్రజల సౌకర్యం షెడ్డు నిర్మించారు. ఇందుకోసం కోసం దాదాపు రూ. 2 లక్షల సొంత నిధులను ఖర్చు చేశారు. పూల మొక్కల కోసం షెడ్డు ఆవరణంలో కుండీల ఏర్పాటు చేశారు. ఆదివారం సర్పంచ్ దంపతులు షెడ్డులోని మొక్కలకు నీరు పొశారు. ఈ సందర్భంగా నిత్యం తహశీల్దార్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు సర్పంచ్ పనితీరుపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తుల పెద్దలు తదితరులు. పాల్గొన్నారు



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**- సర్పంచ్ ఉష సంతోషి మేస్త్రి**

మద్నూర్/ఏప్రిల్5/(జన సంఘర్షణ)



ప్రజా పాలన ప్రభుత్వ హాయంలో జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు కృషి ఫలితంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతున్నాయని డోంగ్లి మండలంలోని మోగా గ్రామ సర్పంచ్ హాలే బస్వంత్ అన్నారు. ఆదివారం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఉన్నప్పటికీ ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాలేదని విమర్శించారు. ప్రస్తుతం అధికారంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వ హాయంలో జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు కృషి ఫలితంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, గ్రామ పెద్దలు పంచాయితీ పాలకవర్గం సభ్యులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

Printed, published and owned by **Rachamallu Madhavi** Printed at **Kranthi Printing Press**, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : **Rachamallu Madhavi**. **RNI Reg No :tel/2024/89323,** Cell 6305026524, Email:janasangarshana@gmail.co